# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -64 | శనివారం 23 -12-2023 | పేజీలు -4. | వెల రూ.2/-





సాదాసీదా క్యాబ్ డ్రైవరే కావొచ్చు


# సేవ్ డెమోక్రసీ..

- మిగతా 2లో పేజీలో




## ఎంపీల మూకుమ్మడి సస్పెన్షన్లపై ధర్నా

## జంతర్‌మంతర్ వద్ద 'ఇండియా' కూటమి నిరసన

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న నేతలు

## భద్రతా వైఫల్యంపై ప్రభుతంపై విమర్శలు

## భాజపా ఎంపీలు పారిపోయారు: రాహుల్ గాంధీ

## రాజ్యాంగ విధులను నిర్వర్తించడంలో వారు విఫలం

## ఎంపీల సస్పెన్షన్?పై ఖర్గే తీవ్రవిమర్శలు

న్యూఢిల్లీ,డిసెంబర్22 **జనవాహిని** పార్లమెంటులోకి దుండగులు చొరబడిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను పెద్ద సంఖ్యలో సస్పెండ్ చేయ డాన్ని నిరసిస్తూ.. 'ఇండియా' కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా శుక్రవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా విపక్ష నేతలు నిరసనలో పాల్గొన్నారు. సేవ్ డెమోక్రసీ పేరిట ఈ కార్యక్రమం చేపట్టారు. భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దాంతో ఉభయ సభల కార్యకలా పాలకు అంతరాయం కలిగిస్తున్నారంటూ సభాపతులు విపక్ష ఎంపీలపై వేటువేశారు. మొత్తం 146 మంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. ఈ మూకుమ్మడి సస్పెన్షన్లపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే జంతర్‌మం తర్ వద్ద విపక్ష పార్టీలకు చెందిన నేతలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ సహా పలువురు నేతలు ఈ ఆందోళనలో భాగమయ్యారు. ప్రజాస్వా మ్య చరిత్రలో ఎక్కడా కూడా 146 మంది ఎంపీలు సస్పెండ్ అయిన పరిస్థితులు లేవు. ప్రజాస్వామ్యం ప్రమాద ంలో ఉందని ప్రజలు తెలుసుకోవాలి. దీనికి ఒక్కటే పరిష్కారం. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి, ఇండియా కూటమిని అధికారం లోకి తేవాలి' అని కాంగ్రెస్ ఎంపీ శశిథ రూర్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీమా ట్లాడారు. ఈ సందర్భంగా లోక్‌సభలో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై ప్రభుత్వాన్ని విమర్శించారు.

# దేశంలో అరాచక పాలన

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి
- దేశాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్,డిసెంబర్22 **జనవాహిని**
దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర ఇండియా కూటమి శుక్రవారం ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియంతృత్వ పోకడలతో మోదీ పాలన కొనసాగుతోందని అన్నారు.

- మిగతా 2లో పేజీలో

# స్వచ్ఛ ఓటర్ల జాబితా ముఖ్యం

- పోలింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలి
- స్వీప్ కార్యక్రమాలు క్రియాశీలకంగా ఉండేలా చూడాలి
- పటిష్ట ప్రణాళికతో ఎన్నికలు సజావుగా నిర్వహించాలి
- పొరపాట్లకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు అవసరం

రాష్ట్ర అధికారులకు ఈసీఐ ప్రతినిధుల బృందం ఆదేశం







# దలాల్ స్ట్రీట్‌లో శాంటాక్లాజ్ లాభాలు

- ఐటీ, మెటల్ షేర్లకు డిమాండ్
- సూచీలకు రెండో రోజూ లాభాలు
- మళ్లీ 71,000 పాయింట్ల పైకి సెన్సెక్స్
- 21,300 పాయింట్ల ఎగువకు నిఫ్టీ

# కరోనా అలర్ట్..

## తెలంగాణలో పెరిగిన పాజిటివ్ కేసులు




వివరాలు 2లో






# అంగన్‌వాడీల రాస్తా రోకో.. దిగ్బంధనం




- అంగన్వాడీలను చుట్టుముట్టి అడ్డుకున్న పోలీసులు
- కట్టడి చేసే క్రమంలో పోలీసులకు మధ్య తోపులాట
- మహిళా పోలీసు తీరుపై అంగన్వాడీల ఆగ్రహం
- పలువురు అంగన్వాడీల బలవంతపు అరెస్టులు

2 లో

# 2024 గగన్‌యాన్‌కు ఇస్రో సంసిద్ధత

- మానవరహిత విమాన పరీక్షలకు సిద్ధం
- ఇస్రో ఛైర్మన్ సోమ్ నాథ్ వెల్లడి




బెంగళూరు,డిసెంబర్22 **జనవాహిని**
2024లో గగన్ యాన్ మిషన్‌కు అంతా సిద్ధం చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు. క్రూ ఎస్కేప్ సిస్టమ్ మానవ రహిత విమాన పరీక్షలకు ఇస్రో సిద్ధమవుతోంది. మొదటి డెవలప్ మెంట్ ఫ్లైట్ టెస్ట్ వెహికల్ తయారీ చివరి దశలో ఉన్నందున గగన్ యాన్ మిషన్ కోసం మానవ రహిత విమాన పరీక్షలను త్వరలో ప్రారంభిస్తామని భారత అంతరిక్ష సంస్థ ఇప్పటికే ప్రకటించింది. గగన్ యాన్ ప్రాజెక్ట్ లో భాగంగా భూమికి 400 మీటర్ల ఎత్తులో ఉన్న వృత్తాకార కక్ష్యలోకి ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులతో కూడిన సిబ్బందిని ఇస్రో ప్రవేశపెట్టనుంది. ఈ మిషన్ ఒకటి నుంచి మూడు రోజులు పడుతుం దని.. వ్యోమగాములు సురక్షితంగా

- మిగతా 2లో పేజీలో

# యూపీఐ కొత్త పుంతలు

## నవంబర్ లావాదేవీలు రూ.17.4 లక్షల కోట్లు

## డిసెంబర్‌లో రూ.20 లక్షల కోట్లకు చేరే చాన్స్




హైదరాబాద్, **జనవాహిని**
యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చెల్లింపులు భారత్‌లో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈ ఏడాది నవంబర్‌లో 1,123.5 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. వీటి విలువ ఏకంగా రూ. 17.4 లక్షల కోట్లను తాకింది. ఈ వేగాన్నిబట్టి చూస్తే డిసెంబర్ నెల యూపీఐ లావాదేవీల విలువ రూ. 20 లక్షల కోట్ల మార్కును చేరే అవకాశం ఉంది. నూతన సంవత్సర వేడుకల కోసం చేసే చెల్లింపులు ఇందుకు దోహదం చేయనున్నాయి. డిసెంబర్ 1-18 తేదీల మధ్య 703 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. వీటి విలువ రూ. 11 లక్షల కోట్లు.

- మిగతా 2లో పేజీలో

# స్వచ్ఛ ఓటర్ల జాబితా ముఖ్యం

అమరావతి: ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు అనేది అత్యంత కీలకమని, 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా రాష్ట్ర అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) అధికారులు ఆదేశించారు. ఓటర్ల జాబితా తయారీలో 100శాతం స్వచ్ఛత ఎంత ముఖ్యమో... ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమని ఈసీఐ ప్రతినిధుల బృందం సారథి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ అన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024, సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై శుక్రవారం విజయవాడలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్, స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్‌తోపాటు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తదితరులు హాజరయ్యారు.

ధర్మేంద్ర శర్మ మాట్లాడుతూ అర్హత ఉన్నవారందరూ ఓటు నమోదు చేసుకునేలా, ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించడం ప్రధానమని చెప్పారు. బూత్, నియోజకవర్గ స్థాయిలో గతంలో నమోదైన పోలింగ్ శాతాలను పరిశీలించి... తక్కువగా ఉన్నచోట అందుకు కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఎలాంటి అవరోధాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసేందుకు సమగ్ర, పటిష్ట ఎన్నికల నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ) అవసరమని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితాతోపాటు సుశిక్షితులైన మానవవనరులు, మెటీరియల్ తదితరాలపై దృష్టిసారించాలన్నారు. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వేదికలు ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఈఎస్ఎంఎస్, సువిధ, ఈఎన్‌కోర్, సీ విజిల్, ఈటీపీబీఎంఎస్, ఓటర్ టర్నవుట్, కౌంటింగ్ ఓట్స్ యాప్‌లపై అధికారులు, సిబ్బందికి తప్పనిసరిగా అవగాహన ఉండాలన్నారు

.జిల్లాస్థాయిలోనూ సమర్థ మానవ వనరులతో ఐటీ టీమ్స్ ఏర్పాటుచేయాలని సూచించారు. సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాగా, ఓటు హక్కుపై స్ఫూర్తిదాయకమైన ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలు, విశ్వసనీయత పెంపొందిస్తూ క్షేత్రస్థాయి తనిఖీల ఆధారంగా ఓటుకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం, మద్యం, డబ్బు తదితరాల అక్రమ రవాణాలను అడ్డుకునేందుకు సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం, ఎన్నికల సమయంలో నమోదైన కేసుల విచారణ, రాజకీయ తటస్థత కలిగిన ఎన్‌జీవోలు, పౌర సంస్థల భాగస్వామ్యం, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖల మధ్య సమన్వయం, ఓటింగ్ శాతం పెంపు కోసం వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు తదితరాలపై ఈసీఐ అధికారులు పలు సూచనలు చేశారు.

# 2024 గగన్‌యాన్‌కు ఇస్రో సంసిద్ధత

(మొదటి పేజీ (తరువాయి)

భూమికి తిరిగి రావడానికి కావాల్సిన సిస్టమ్ పై దృష్టి సారించామని ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్ తెలిపారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇస్రో తన లైఫ్ సపోర్ట్ సిస్టమ్ టెక్ని అభివృద్ధి చేస్తుందని ఇస్రో చైర్మన్ ఎస్. సోమ్‌నాథ్ వెల్లడించారు. ఇతర దేశాలు తమ రీసెర్చ్ లను పంచుకునేందుకు ఇష్టపడవని చైర్మన్ తెలిపారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనేజేషన్ (ఇస్రో) 2023లో చంద్రయాన్3 తో సహా అనేక సక్సెస్ ఫుల్ అంతరిక్ష ప్రయోగాలతో యూనివర్సల్ హిస్టరీ మేకర్ అయిందని సోమ్ నాథ్ అన్నారు. ఇస్రో చేసిన అంతరిక్ష పరిశోధనలకు ప్రపంచం ప్రశంసలు కురిపించిందన్నారు. ఇస్రో మరో అంతరిక్ష ఫ్లైట్ మిషన్.. గగన్ యాన్.. దీనికోసం లైఫ్ సపోర్ట్ సిస్టమ్ టెక్నాలజీని పంచుకోవ డానికి ఇతర దేశాలు పంచుకోవడానికి సిద్దంగా లేవన్నారు. అయినప్పటికీ స్వదేశీ ఎన్విరాన్ మెంటల్ కంట్రోల్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నందున ఇస్రో ఆశయానికి ఎలాంటి అడ్డంకులు లేవని సోమ్ నాథ్ ప్రకటించారు. ఈ మిషన్ తో భారత్ మరోసారి చరిత్ర సృష్టిస్తుందన్నారు. మనోహర్ పారికర్ విద్వాన్ మహోత్సవ్ 2023లో ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ..పర్యావరణ నియంత్రణ, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయడంలో మాకు అనుభవం లేదు. రాకెట్లు, ఉపగ్రహాలు మాత్రమే రూపొందిస్తున్నాం..అయితే ఈ సపోర్టు ను ఇతర దేశాలనుంచి ఆశించాం. ఏ ప్రభుత్వమూ క్లిష్టమైన పరిజ్ఞానాన్ని అందించేందుకు సిద్ధంగా లేదు. దశాబ్దాల కాలంగా సహకారం, సాంకేతికత పురోగతి ద్వారా నాసా(అమెరికా), రోస్కోస్మోస్ (రష్యా), ఇఎస్ఎ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ) వంటి అంతరిక్ష సంస్థలు ఇసిఎల్ఎస్ఎస్ వ్యవస్థల అభివృద్ధికి సహకారాన్ని అందించాయి. అయినప్పటికీ సంబంధిత పరిశోధలను ఇస్రోతో పంచుకోవడంలో వారు విముఖత చూపారని..దీంతో ఇసిఎల్ఎస్ఎస్ వ్యవస్థను స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించాలని ఇస్రో నిర్ణయించింద న్నారు. సాంకేతిక.. అంతరిక్షంలోని అనేక సవాళ్లతో కూడిన వాతావరణంలో వ్యోమగామి మనుగడకు అవసరమైన గాలి నాణ్యత, నీటి సరఫరాను నిర్వహిస్తుంది. యాక్టివేటెడ్ చార్ కోల్ బెడ్లు, ఉత్ప్రేరక ఆక్సిడైజర్లు, మాలిక్యులర్ జల్లెడలతో కూడిన ఖచ్చితమై మెకానిజమ్‌ల ద్వారా ఈ వ్యవస్థ క్యాబిన్ గాలి నాణ్యతను నియంత్రిస్తుంది. సిబ్బందికి శ్వాసక్రియ వాతావరణాన్ని నిర్ధారిస్తుంది.

## ఎస్ఐ అభ్యర్థుల ఎంపిక జాబితా విడుదల

- పారదర్శకంగా మెరిట్, రోస్టర్ విధానంలో నియామకాలు


-411 సివిల్, ఏపీఎస్పీ ఎస్ఐ పోస్టుల భర్తీ

-315 సివిల్ ఎస్ఐ పోస్టుల్లో 102 మంది మహిళలకు అవకాశం

-సివిల్ ఎస్ఐ పురుషుల్లో టాపర్‌గా జి.విజయభాస్కరరావు

-మహిళా టాపర్‌గా ఎల్.కృష్ణవేణి

-ఏపీఎస్పీకి 96 మంది ఎంపిక.. టాపర్‌గా రానెల్లి కోటారావు




అమరావతి: రాష్ట్రంలో ఎస్ఐ పోస్టులకు ఎంపికైనవారి జాబితాను రాష్ట్ర పోలీసు నియామక మండలి శుక్రవారం ప్రకటించింది. అత్యంత పారదర్శకంగా అభ్యర్థుల ప్రతిభ, రిజర్వేషన్ల ప్రకారం సివిల్, ఏపీఎస్పీ విభాగాల్లో మొత్తం 411 ఎస్ఐ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది. 315 సివిల్ ఎస్ఐ (పురుషులు, మహిళలు), 96 ఏపీఎస్పీ ఎస్ఐ (పురుషులు) పోస్టులకు రాత పరీక్షల ఫలితాల అనంతరం నాలుగు జోన్ల వారీగా మెరిట్ జాబితాను ప్రకటించింది. సివిల్ ఎస్ఐ పోస్టులకు ఏకంగా 102 మంది మహిళలు ఎంపికవ్వడం విశేషం. మొత్తం సివిల్ ఎస్ఐ పోస్టులకు సంబంధించి విశాఖపట్నం జోన్‌లో 50, ఏలూరులో 105, గుంటూరులో 55, కర్నూలులో 105 మందిని ఎంపిక చేశారు.

టాపర్లు వీరే..

సివిల్ ఎస్ఐ పురుషుల విభాగంలో గోనబోయిన విజయభాస్కరరావు (రి.నం. 5033539) 400 మార్కులకు గాను 284 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఈయన ఏలూరు జోన్‌కు ఎంపికయ్యారు. మహిళల్లో లోగిసా కృష్ణవేణి (రి.నం.5052468) 273 మార్కులతో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ఏపీఎస్పీ విభాగంలో రానెల్లి కోటారావు (రి.నం.5036787) 300 మార్కులకు గాను 190.5 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు.త్వరలో పోలీసు నియామక మండలి ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలతోపాటు బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ చేపట్టనుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఎంపికైన అభ్యర్థులకు అనంతపురంలోని ఏపీ పోలీసు అకాడమీలో శిక్షణ ఇవ్వనుంది.

# దలాల్ స్ట్రీట్‌లో శాంటాక్లాజ్ లాభాలు

ముంబై: క్రిస్మస్‌కు ముందు దలాల్ స్ట్రీట్‌లో శాంటా క్లాజ్ ర్యాలీ కనిపించింది.పతనమైన షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో స్టాక్ సూచీలు రెండో రోజూ లాభపడ్డాయి. ఐటీ, మెటల్, టెక్, ఆటో, ఫార్మా, రియల్టీ షేర్లు రాణించాయి. ఫలితంగా సెన్సెక్స్ 242 పాయింట్లు పెరిగి 71,107 వద్ద నిలిచింది. నిఫ్టీ 94 పాయింట్లు బలపడి 21,349 వద్ద స్థిరపడింది. ఉదయం స్వల్పలాభాలతో మొదలైన స్టాక్ సూచీలు ట్రేడింగ్ ఆద్యంతం తీవ్ర లాభ, నష్టాల మధ్య కదలాడాయి.ఒక దశలో సెన్సెక్స్ 395 పాయింట్లు లాభపడి 71,260 వద్ద, నిఫ్టీ 135 పాయింట్లు పెరిగి 21,390 వద్ద ఇంట్రాడే గరిష్టాలు నమోదు చేశాయి. బ్యాంకులు, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. చిన్న, మధ్య తరహా షేర్లకు డిమాండ్ లభించడంతో బీఎస్ఈ స్మాల్, మిడ్ క్యాప్ షేర్లు 1.04%, 0.75% చొప్పున పెరిగాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.2,829 కోట్ల షేర్లు, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2,167 కోట్ల షేర్లు కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ట్రేడవుతున్నాయి.

పబ్లిక్‌కు కనీసం 25 శాతం వాటా(ఎంపీఎస్) కల్పించే అంశంలో పదేళ్ల గడువు లభించడంతో ఎల్ఐసీ షేరు 4% పెరిగి రూ.793 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 7% పెరిగి రూ.820 వద్ద ఏడాది గరిష్టాన్ని తాకింది. షేరు నాలుగు లాభపడంతో కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులో రూ.18,057 కోట్లు పెరిగి రూ.5.01 లక్షల కోట్లకు చేరింది.

? ఒడిదుడుకుల ట్రేడింగ్‌లో ఐటీ షేర్లు రాణించాయి. విప్రో 6.55%, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 4%, ఎంఫసీస్, హెచ్‌సీఎల్ టెక్ 3%, కోఫోర్జ్ 2.50%, ఎల్అండ్‌టీఎం, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ ఒకటిన్నర శాతం, ఎల్‌టీటీఎస్, టీసీఎస్ షేర్లు ఒకశాతం చొప్పునలాభపడ్డాయి. స్టాక్ మార్కెట్ వరుస 3 రోజులు పనిచేయదు. శని, ఆదివారాలు సాధారణ సెలవులు కాగా, సోమవారం(డిసెంబర్ 25న) క్రిస్మస్ సందర్భంగా ఎక్ఛేంజీలు పనిచేయవు. ట్రేడింగ్ తిరిగి మంగళవారం యథావిధిగా ప్రారంభం అవుతుంది.

## యూపీఐ కొత్త పుంతలు

(మొదటి పేజీ తరువాయి)

పండుగల సీజన్‌తో..

ఈ ఏడాది జూలై నుంచి సెప్టెంబర్ మధ్య యూపీఐ లావాదేవీల విలువ ప్రతి నెల రూ.15.3-15.8 లక్షల కోట్ల మధ్య నమోదైంది. పండుగల సీజన్ కారణంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో యూపీఐ లావాదేవీలతోపాటు విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. గడిచిన రెండు మాసాల్లోనూ ప్రతి నెల విలువ రూ.17 లక్షల కోట్ల మార్కును తాకింది. 2023 అక్టోబర్‌లో 1,140.8 కోట్ల లావాదేవీలు జరగగా వీటి విలువ రూ.17.1 లక్షల కోట్లుగా ఉంది. ఇక 2022 డిసెంబర్‌లో రూ.12.8 లక్షల కోట్ల విలువైన 783 కోట్ల లావాదేవీలు జరిగాయి. అదే ఏడాది నవంబర్‌లో రూ.11.9 లక్షల కోట్ల విలువైన 731 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి.

**తొలి స్థానంలో ఫోన్‌పే..**

ప్రస్తుతం భారత్‌లో 516 బ్యాంకులు యూపీఐ సేవలను అందిస్తున్నాయి. థర్డ్ పార్టీ యాప్, డిజిటల్ పేమెంట్స్, ఫైనాన్షియల్ సర్వీసులు అందిస్తున్న ఫోన్‌పే నవంబర్ నెలలో రూ. 8,54,939 కోట్ల విలువైన 528 కోట్ల లావాదేవీలతో తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. లావాదేవీల విలువ పరంగా గూగుల్ పే, పేటీఎం పేమెంట్స్ బ్యాంక్, క్రెడ్, ఐసీఐసీఐ బ్యాంక్ యాప్స్, యెస్ బ్యాంక్ యాప్స్, భీమ్, అమెజాన్ పే, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాప్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్ యాప్స్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

# అంగన్‌వాడీల రాస్తా రోకో..దిగ్బంధనం



విశాఖపట్టణం,డిసెంబర్22 న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు పెద్ద ఎత్తున రాస్తారోకో చేసి దిగ్బంధనం చేశారు. శుక్రవారం స్థానిక 16వ నెంబరు జాతీయ రహదారిపై భీమిలి అర్బన్, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల కార్మికులు గంటకు పైగా దిగ్బంధం చేశారు. హైవే వద్దకు వెళ్లొద్దని పద్మనాభం మండల సిఐ సిఐటియు నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తిని సర్ది చెప్పడంతో పాటు ఓ సందర్భంలో హెచ్చరించినప్పటికీ, శాంతియుతంగానే ఆందోళన చేస్తున్నట్లు మూర్తి బదులిచ్చారు. స్థానిక సి ఐ టి యు కార్యాలయం వద్ద ప్రారంభమైన అంగన్వాడీల ర్యాలీని తొలుత అడ్డుకునేందుకు మహిళా పోలీసులు చేసిన ప్రయత్నాన్ని ఆది లోనే అడ్డుకున్నారు. ర్యాలీకి ముందు మహిళా పోలీసులు వలయాకారంలో ఉంటూ వేంకటేశ్వర మెట్ట, హైవే వరకు నీడలా పోలీసులు వెళ్లారు. హై వే వద్ద రాస్తారోకో చేశారు. సిఐ టి యు నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యమ నేపథ్యాన్ని, సిఎంకు తెలియకుంటే, గతంలో సిఎంగా పని చేసిన చంద్రబాబు నాయుడును అడిగితే తెలుస్తుందని స్పష్టం చేశారు. మూర్తి మాట్లాడుతుండగా, పోలీసులు ఉన్న పళంగా అరెస్ట్ చేసి జీపులోకి ఎక్కించారు. పోలీసు జీపు ముందుకు కదలనీయ కుండా అంగన్వాడీలు రోడ్డుపైనే బై ఠాయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ లకు, మహిళా పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఒకానొక దశలో ఏం జరుగుతుందో తెలియని పరిస్తితి. పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పోలీసులు రో ప్ సాయంతో హైవే పైకి వెళ్లకుండా కట్టడి చేశారు. అయినా సరే రోప్ కింద కు వెళ్లి, చేదించుకుని మళ్ళీ హై వే ఎక్కారు. వారిని కట్టడి చేయడానికి పోలీసులు చేసిన ప్రయత్నాన్ని పలు మార్లు అంగన్వాడీ లు అడ్డుకున్నారు. ఒక సందర్భంలో తీవ్రంగా ప్రతిఘటించారు. ఓ మహిళా పోలీస్ బూటు తో తన్నడం తో అంగన్వాడీ లు ఆమె తీరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం జేశారు. పోలీసులకు, అంగన్వాడీ లకు మధ్య పెనుగులాటలో ఎ పి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హె ల్ప ర్స్ యూనియన్ (సి ఐ టి యు) గౌరవాధ్యక్షులు కె వెంకట లక్ష్మి నోటి వద్ద గాయమై, రక్త స్రావం అయింది. ఆమెతో పాటు మరికొందరిని జీపులో అరెస్ట్ చేసి భీమిలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నార్త్ సబ్ డివిజన్ ఎ సి పి శివ శంకర రెడ్డి ఆధ్వర్యంలో పద్మనాభం సిఐ, భీమిలి ఎస్సై, ఎ ఎస్సై, సిబ్బంది మహిళా పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# కోవిడ్ కొత్త వేరియంట్‌పై ముందస్తు చర్యలు

(మొదటి పేజీ (తరువాయి)

వేరియంట్‌పై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎంకు అధికారులు చెప్పారు. ఎలాంటి కాంప్లికేషన్స్ లేకుండానే ఈ కోవిడ్ వేరియంట్ సోకినవారు రికవరీ అవుతున్నారని అధికారులు తెలిపారు.

ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే కోలుకుంటున్నారని వెల్లడించారు. డెల్టా వేరియంట్ తరహా లక్షణాలు లేవని అధికారులు తేల్చారు. అయితే జేఎన్-1కు వేగంగా విస్తరించే లక్షణం ఉందని వివరించారు. లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని.. పాజిటివ్ వచ్చిన శాంపిళ్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. కొత్త వేరియంట్లను గుర్తించ డానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నాయని చెప్పారు.గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ పెడుతున్నామని అధికారులు తెలిపారు. అలాగే ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కూడా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయ న్నారు. ప్రభుత్వ పరంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధం చేస్తున్నామని అన్నారు.

పీఎస్ఏ ఎ÷-లాంట్లు నడిపి సత్వర వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తు న్నామన్నారు. అలాగే ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు, డి-టైప్ సిలిండర్లు కూడా సిద్ధంచేశామని, 56,741 ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధంగా ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.ఈ వేరియంట్ వల్ల ఆందోళన అనవసరమని వైద్యులు చెప్తున్నారని సీఎం జగన్ తెలిపారు.

# దేశంలో అరాచక పాలన




(మొదటి పేజీ (తరువాయి)

దేశంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. దేశంలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేదని.. ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పార్లమెంటు భవనంలో దాడిపై వివరణ ఇవ్వాలని అడిగిన 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గుర్తు చేశారు. పార్లమెంటును రక్షించలేని బీజేపీ.. దేశ రక్షణను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. అనేక మంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం దేశంలో అరాచక పాలన సాగుతోందని భట్టి మండిపడ్డారు. పార్లమెంటు ఘటనపై హోంమంత్రి నుంచి ఎలాంటి సమాధానం రావడంలేదని దుయ్యబట్టారు. ఈ ధర్నాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, రాజకీయ ప్రముఖులు, తదితరలు పాల్గొన్నారు.

# కరోనా అలర్ట్.. తెలంగాణలో పెరిగిన పాజిటివ్ కేసులు

హైదరాబాద్: తెలంగాణలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 కారణంగా పాజిటివ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇక, తెలంగాణలో కొత్తగా మరో తొమ్మిది పాజిటివ్ కేసులు నమోదు అయినట్టు వైద్యారోగ్యశాఖ తాజా బులిటెన్‌లో పేర్కొంది.వివరాల ప్రకారం.. తెలంగాణలో కొత్త మరో తొమ్మిది పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇక, ప్రస్తుతం రాష్ట్రంలో 27 యాక్టివ్ కేసులు ఉన్నాట్టు బులిటెన్‌లో తెలిపారు. అలాగే, కరోనా నుంచి నేడు ఒకరు కోలుకున్నారు. ఈరోజు తెలంగాణలో 1245 మందికి కరోనా టెస్టులు నిర్వహించినట్టె పేర్కొన్నారు. ఈరోజు నమోదైన కేసుల్లో హైదరాబాద్‌లో ఎనిమిది, రంగారెడ్డిలో ఒక పాజిటివ్ కేసు నమోదు అయ్యింది.మరోవైపు.. వరంగల్ ఎంజీఎంలో కరోనా కలకలం చోటుచేసుకుంది. ఎంజీఎం ఆసుపత్రిలో రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఎంసీ వైరాలజీ ల్యాబ్‌లో ఆరు శాంపిల్స్ ఆర్‌టీపీసీటీ టెస్ట్‌కు పంపగా.. రెండు పాజిటివ్‌గా వచ్చాయి. భూపాలపల్లికి చెందిన యాదమ్మ అనే మహిళతోపాటు మరో వ్యక్తి రాజేందర్‌కు పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు. వీరిద్దరికి కోవిడ్ వార్డులో చికిత్స అందిస్తున్నారు.

# సేవ్ డెమోక్రసీ..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ఆ ఘటన జరిగిన వెంటనే భాజపా ఎంపీలు సభ నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు. కొందరు యువత పార్లమెంట్‌లో ప్రవేశించి, పొగ వెదజల్లారు. ఆ వెంటనే సభ నుంచి పలువురు భాజపా ఎంపీలు బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో భద్రతా వైఫల్యం ప్రధాన అంశం. అదే సమయంలో ఆ యువకులు అలా ఎందుకు నిరసన చేశారనేది మనం గమనించాల్సిన మరో అంశం. దేశంలోని నిరుద్యోగమే అందుకు కారణం. ఈ నిరుద్యోగం గురించి మీడియా మాట్లాడదు. కానీ రాహుల్ గాంధీ వీడియో రికార్డు చేస్తున్నారని మాత్రం చర్చిస్తుంది’ అని రాహుల్ అసహనం వ్యక్తం చేశారు. ఈ భద్రతా వైఫల్యంపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన విపక్ష ఎంపీలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నుంచి పాఠాలు నేర్చుకున్నామని చెప్పారు కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంపీ సస్పెన్షన్? విషయమై లోక్?సభ స్పీకర్?, రాజ్యసభ ఛైర్మన్?పై పరోక్ష విమర్శలు గుప్పించారు ఖర్గే. ఎంపీలను రక్షించే బాధ్యతల్లో ఉన్నవారే రాజ్యాంగ విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారని ఆరోపించారు కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. పార్లమెంట్? ఉభయ సభల నుంచి విపక్ష ఎంపీలను సస్పెండ్ చేసిన నేపథ్యంలో స్పీకర్?, రాజ్యసభ ఛైర్మన్?పై ఆయన పరోక్ష విమర్శలు చేశారు. దిల్లీలో గురువారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నుంచి పాఠాలు నేర్చుకున్నామని చెప్పారు. త్వరలో జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. ఫలితాలు ప్రతికూలంగా వచ్చినా, ఓటు షేర్? పెరగడం లాంటివి కొన్ని సానుకూలంగా జరిగాయని తెలిపారు. “ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఎలా ధ్వంసం చేస్తుందో దేశం మొత్తం చూస్తోంది. కీలకమైన బిల్లులను ఎలాంటి చర్చలు లేకుండానే ఆమోదించుకుంటోంది. పార్లమెంట్?ను అధికార పార్టీ వేదికగా మార్చుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. రాజ్యాంగ పదవులు పొందిన వారు కుల, ప్రాంత రాజకీయాలు చేస్తున్నారు. ఇటీవల వచ్చిన అసెంబ్లీ ఫలితాలు నిరాశకు గురిచేశాయి. వాటిని విశ్లేషించుకుంటాం.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన మాజీ కేంద్రమంత్రి

గూడూరు,: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా ఉంది. దానిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని కోరుతూ ఈరోజు హైదరాబాద్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహను కలిసి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ వినతిపత్రం ఇచ్చారు. ఏజెన్సీ ఏరియా లో ఉన్న గూడూరు ఆసుపత్రి చుట్టూ పక్కల రెండు మూడు మండలాలకు పెద్ద దిక్కుగా ఉందని, నిత్యం వందలాది మంది రోగులు ఆసుపత్రికి వస్తూ ఉంటారు అని రోగుల సంఖ్య పెరిగినప్పుడు ఒకే బెడ్ పై ఇద్దరికీ వైద్యం అందిచిన ఘటనలు కూడా చాలా ఉన్నాయని అన్నారు. అలాగే ఆసుపత్రిలో వైద్యుల కొరత స్టాఫ్ అవసరం ఉందని దానికి తగినట్లుగా వారిని నియమించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ని కోరగా వారు సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, సింగిల్ విండో బ్యాంక్ డైరెక్టర్ వేం శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు బుడిగే సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జయసింగ్ రాథోడ్



హైదరాబాద్: తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రవీందర్ నాయక్ నిఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల రవీందర్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బండారి కృష్ణ, అక్బర్ లు కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో కరోనా కేసులు నిల్

**- జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జీవన్**



మహబూబనగర్, గత మూడు రోజులుగా రాష్ట్రంలో కరోనా కలకలం మొదలైందని, ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కరోనా లక్షణాలతో బుధవారం 4 గురు, గురువారం 3 గురికి కరోనా పరీక్షలు నిర్వహించగా 'నెగెటివ్' రిపోర్టు వచ్చిందని ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్.జీవన్ తెలిపారు. కరోనా పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా మాస్కులను ధరించవలసిందిగా ఆయన సూచించారు. ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధుల చికిత్సలకై సౌకర్యాలు ఉన్నాయని, ప్రజలు ఎలాంటి భయాలకు లోనుకావద్దని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి తమ ఆసుపత్రి సిబ్బంది సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# కరోనా కేసులు పెరిగిన వైద్యులు సిద్ధంగా ఉన్నారు



తెలంగాణ బ్యూరో, రాష్ట్రంలో కరోనా కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. దీంతో ఇవాళ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తెలంగాణ ఇ రాష్ట్ర సచివాలయంలో వైద్య విధాన పరిషత్ 'పై పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఈ సమీక్ష సమావేశంలో మెడికల్ అండ్ హెల్త్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ ఆర్వీ కణ్ణన్, వైద్య విధాన పరిషత్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ రాష్ట్రంలో కోవిడ్ కేసులు పెరిగినా వైద్యులు సిద్ధంగా ఉన్నారు.. ఇప్పటికే అక్కడక్కడ కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి.. అప్రమత్తంగా ఉండాలని అన్ని ఆస్పత్రులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి కరోనా సన్నద్ధతపై వివరించాం.. అన్ని హస్పటల్స్ లో కరోనా టెస్ట్ ల సంఖ్య పెంచుతున్నామని ఆయన చెప్పుకొచ్చారు.

పండగల సీజన్ కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.

. గుంపులోకి వెళ్ళినప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి.. ప్రభుత్వం మాస్క్ నీ తప్పని సరి చేసినా చెయ్యక పోయినా ప్రతి ఒక్కరూ గుంపుల్లోకి వెళితే మాస్క్ నీ బాధ్యతగా ధరించాలి.. ఓమిక్రన్ వేరియంట్ కి సబ్ వేరియంట్ %జీఏ%.1 కాబట్టి కంగారు పడాల్సిన అవసరం లేదు.. వ్యాప్తి ఎక్కువగా ఉన్నప్పటికీ తీవ్రత తక్కువగా ఉంటుంది అంటూ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.

# విజృంభిస్తోన్న కొవిడ్ ..

## 594 కేసులు .. ఆరుగురు మృతి



న్యూఢిల్లీ, భారత్‌లో మరోసారి కొవిడ్ విజృంభిస్తోంది. గత కొన్ని రోజులుగా కరోనా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా జెఎన్.1 సబ్ వేరియంట్ వ్యాప్తి చెందుతోంది. గురువారం 594 కేసులు నమోదైనట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. బుధవారంతో పోలిస్తే యాక్టివ్ కేసులు 2,311 నుండి 2,669కి పెరిగాయి. ఒక్క కేరళలోనే 265 కేసులు నమోదైనట్లు తెలిపింది. కేరళలో ముగ్గురు, కర్ణాటకలో ఇద్దరు, పంజాబ్‌లో ఒకరు సహా మొత్తం ఆరుగురు మరణించగా, మృతుల సంఖ్య 5,33,327కి చేరింది.ఈ వేరియంట్‌ను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని నీతి అయోగ్ సభ్యుడు వి.కె.పాల్ తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్రాల్లో పరీక్షలను వేగవంతం చేశామని అన్నారు. ఆస్పత్రిలో చేరేవారి సంఖ్యలో పెరుగుదల లేదని చెప్పారు. కర్ణాటకలో మాస్క్‌ను తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. కేరళ, మహారాష్ట్రల్లోనూ రద్దీ ప్రాంతాల్లో మాస్క్‌ను వినియోగించాల్సిందిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయి.జెఎన్.1 అనేది "పిరోలా" వేరియంట్ బిఎ 2.86 వర్గానికి చెందినదని, ఇది ఓమిక్రాన్ సబ్‌వేరియంట్ అని ఐఎంఎ కొవిడ్ టాస్క్ ఫోర్స్ డాక్టర్ రాజీవ్ జయదేవన్ గురువారం పేర్కొన్నారు. జెఎన్.1 వృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధులు కలిగి ఉన్నవారికి సమస్యాత్మకంగా ఉంటుందని అన్నారు.

# నిలోఫర్ లో ఇద్దరు చిన్నారులకు కరోనా

– 24 గంటలలో ఆరు కేసులు నమోదు



హైదరాబాద్, గ్రేటర్ హైదరాబాద్‌లో కరోనా కలకలం రేపుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో ఇద్దరు చిన్నారులు కరోనా బారినపడ్డారు. నాలుగైదు రోజులుగా తీవ్రమైన జ్వరం, ఊపిరి పీల్చుకోవడంలో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. 14 నెలల చిన్నారికి కరోనా సోకింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 19 యాక్టివ్ కేసులు ఉన్నాయి .కరోనా వ్యాప్తితో ఎంజీఎం సిబ్బంది అప్రమత్తమ య్యారు. మాస్క్ లేనిదే ఆసుపత్రిలోకి అనుమతించడం లేదు. కోవిడ్ పేషెంట్లకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తెలంగాణలో కొత్తగా 6 కరోనా కేసులు నమోదు కాగా, ఇప్పటి వరకు 20 కేసులు నమోదయ్యాయి. 16 కేసులు హైదరాబాద్‌లోనే నమోదైనట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. కరోనా నుంచి ఒకరు రికవరీ కాగా, 19 మందికి చికిత్స కొనసాగుతోంది. కొత్తగా వచ్చిన కేసుల్లో హైదరా బాద్‌లో నాలుగు, మెదక్‌లో ఒకటి, రంగారెడ్డిలో ఒక కరోనా కేసు నమోదైంది. ఇప్పటివరకు 925 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.

## తెలుగు రాష్ట్రాల్లో కరోనా కలవరం

అమరావతి, తెలుగు రాష్ట్రాలను 'కొత్త' కరోనా కేసులు



కలవరపెడుతున్నాయి. ఎపిలో తాజాగా 2 కేసులు నమోదయ్యాయి. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో తొలి కొవిడ్ కేసు నమోదైంది. 85 ఏళ్ల వఅద్ధురాలికి కొవిడ్ సోకినట్లు సమాచారం. అప్రమత్తమైన వైద్యాధికారులు శాంపిల్ ను జీనోమ్ సీక్వెన్స్ ల్యాబ్ కు పంపించారు. ఏలూరులోని ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీ వైద్యునికి కోవిడ్ పాజిటివ్ గా నిర్ధారణయ్యింది. వేరియంట్ నిర్ధారణ కోసం శ్వాబ్ ను హైదరాబాద్ జినోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్ కు పంపారు. అయితే, ఆందోళన చెందాల్సిన పని లేదని పాజిటివ్ వచ్చిన వ్యక్తికి ఎలాంటి లక్షణాలు లేవని డీఎం అండ్ హెచ్ఓ తెలిపారు. పాజిటివ్ వ్యక్తి వేరే ఇతర రాష్ట్రాలకు ఎక్కడా ప్రయాణం చేయలేదని స్పష్టం చేశారు.తెలంగాణలో%ా తాజాగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో ఇద్దరు చిన్నారులు కరోనా బారినపడ్డారు. నాలుగైదు రోజులుగా తీవ్రమైన జ్వరం, ఊపిరి పీల్చుకోవడంలో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. 14 నెలల చిన్నారికి కరోనా సోకింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 19 కోవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా వ్యాప్తితో ఎంజీఎం సిబ్బంది అప్రమత్తమయ్యారు. మాస్క్ లేనిదే ఆసుపత్రిలోకి ఎవ్వరినీ అనుమతించడం లేదు. కోవిడ్ పేషెంట్లకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

**అప్రమత్తమైన ఎపి వైద్య ఆరోగ్య శాఖ**

కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1పై కేంద్ర ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో %ా% ఎపిలోనూ వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో కొత్తగా 2 కేసులు వెలుగుచూడడంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కఅష్ణబాబు అన్నారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో ఉన్న విలేజ్ క్లినిక్స్ అన్నింటికీ యాంటీజెన్ టెస్ట్ కిట్స్ ఇప్పటికే అందజేశామని, అక్కడ ఏదైనా పాజిటివ్ నిర్ధారణ అయితే, దానిని ఆర్టీపీసీఆర్ టెస్టుకు పంపేందుకు వీలుగా రాష్ట్రంలోని 11 వైద్య కళాశాలల్లో పరీక్షలకు అవసరమైన సౌకర్యాలు సిద్ధంగా ఉంచామన్నారు. అక్కడ కూడా కోవిడ్ పాజిటివ్ అని తేలితే విజయవాడలోని జీనోమ్ సీక్వెన్సింగ్ కు పంపి వేరియంట్ ను గుర్తించి వైరస్ వ్యాప్తి నిరోధానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# నేటికీ అందని నవంబర్ నెల జీతాలు

## జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఆవేదన

విశాఖపట్నం,: క్రిస్మస్ పండగ దగ్గరికి వస్తున్నా తమకు నవంబర్ నెల వేతనాలు ఇంకా అందకపోవడంతో వైద్యఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం)లో పనిచేస్తున్న ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. దసరా, దీపావళి, ఇపుడు క్రిస్మస్ ఇలా అన్ని పండగలకు సకాలంలో వేతనాలు అందకపోవడం వల్ల కుటుంబాలతో ఇబ్బందులు పడుతున్నామని నేషనల్ హెల్త్‌మిషన్ ఉద్యోగుల యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు గోపి, వీరబ్రహ్మం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 196 కేడర్‌లతో 22వేల మంది ఎన్‌హెచ్ఎంలో విధులు నిర్వహిస్తుండగా, ఉమ్మడి విశాఖలో 1500మందికి పైగా ఈ విభాగంలో పనిచేస్తున్నారు.తమకు కేంద్రం, రాష్ట్రం 60: 40 నిష్పత్తిలో వేతనాలు చెల్లించాల్సి ఉందని, అయినా ప్రతినెలా సకాలంలో వేతనాలు అందక ఆలస్యం కావడంతో అవస్థలు పడక తప్పడం లేదని వాపోతున్నారు. వేతనాలు సక్రమంగా అందకపోవడం వల్ల ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, నిత్యావస ౕరాలు, ఇలా నెలవారీ కుటుంబపోషణ వ్యవహారాలన్నీ ఎలా సాగుతాయని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వా లు స్పందించి ప్రతినెలా ఒకటోతేదీన వేతనాలు చెల్లింపు చర్యలు చేపట్టాలని, అలాగే ప్రస్తుతం క్రిస్మస్‌కు వచ్చేనెలలో వచ్చే సంక్రాంతి ముందే వేతనాలు చెల్లింపునకు చర్యలు చేపట్టాలని వేడుకుం టున్నారు. దీనిపై నేషనల్ హెల్త్ మిషన్ ఎండి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ తక్షణ చర్యలు చేపట్టాలని వేడుకుంట ున్నారు.

# దుబాయ్‌లో సీఎం జగన్ పుట్టినరోజు సంబరాలు




దుబాయిలో వందలాది జగనన్న అభిమానుల నడుమ అత్యంత వైభవంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్ఐ అడ్వైజర్ ప్రసన్న సోమిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు సింహాద్రిపురం మహమ్మద్ జిలాన్ భాష, తరపట్ల మోహన్, రెడ్డయ్య రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, సయ్యద్ నాసర్, చిల్లే తాతాజీ, పాస్టర్ యోహన తదితరుల ఆధ్వర్యంలో దుబాయ్‌లో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో నిర్వహించారు. ఈ వేడుకుల్లో భారీగా అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 600 మంది జగనన్న అభిమానులు, కార్యకర్తలు పాల్గొని సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జగనన్న జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసిన అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన 400 మహిళలకు చీరల పంపిణీతో పాటు సింహాద్రిపురం మహమ్మద్ జిలాన్ భాష, పవన్ కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది ప్రవాసఆంధ్రులకు %ఉూాచీ=ూ% బీమా పథకంకు ఆర్థిక సహాయం చేశారు. దాదాపు 100 మంది కొత్తవారిని వైఎస్ఆర్సిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రసన్న సోమిరెడ్డి, మహమ్మద్ జిలాన్ భాష, మోహన్ తరపట్ల ప్రసంగిస్తూ సీఎం జగన్ పాలనలో ఏపీలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రామాలని వివరిస్తూ మళ్లీ వచ్చే 2024 ఎలక్షన్లలో పార్టీ కార్యకర్తలు అభిమానులు ఎటువంటి విభేదాలు లేకుండా, ఒకరినొకరు కలుపుకొని, ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా శక్తీ వంచన లేకుండా కృషి చేసి మళ్లీ వైఎస్సార్‌సీపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. తిరిగి వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చివరగా కార్యక్రమానికి విచ్చేసి, విజయవంతం కావడానికి కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులకు, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, ఓగూరి శ్రీనివాస్, పాస్టర్ అనిల్, కొల్లే రవికుమార్, కటికితల ప్రకాశ్, పాలపర్తి నీలిమ, గోసంగి లక్ష్మి, విజయ, మేడిది శ్యామ్, కళ్యాణ్, శ్యామ్ సురేంద్రరెడ్డి, వెంకటరమణారెడ్డి, సయ్యద్ సలీమ్, షేక్ షోయబ్, వెంకటప్పరెడ్డి, ఆర్టీఏ జహీర్, గూడూరు విజయ్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, మూగజీవాలను మరియు పర్యావరణాన్ని కాపాడుకుందాం..!

- జెడ్.నాసిర్ ఝూ, బండిఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్.



బండి ఆత్మకూర్. డిసెంబర్ 22. జనవాహిణి న్యూస్.
నంద్యాల డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వారి ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ శ్రీశైలము టైగర్ రిజర్వు పరిధిలోని బండి ఆత్మకూరు రేంజిలోని వివిధ గ్రామాల ప్రజలకు మరియు బండి ఆత్మకూరు రేంజి పరిధిలోని ప్రముఖ క్షేత్రమైన ఓంకారము నకు విచ్చేయు ప్రయాణికులకు, భక్తులకు బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జెడ్.నాసిర్ ఝూ గారు తెలియజేస్తూ జనవరి 1వ తేది నుండి ప్రాజెక్ట్స్ టైగర్, బండి ఆత్మకూరు పరిధిలోని వివిధ ప్రాంతాలైన అటవీ సమీప గ్రామ శివారు పరిసరాలలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ గ్లాసులు మరియు ఇతర ప్లాస్టిక్ ఆధార వినియోగ వస్తువులను కేంద్ర ప్రభుత్వ సూచనలు మరియు నాగార్జున సాగర్ శ్రీశైలము టైగర్ రిజర్వు ఈకో సెన్సిటివ్ జోన్ నోటిఫికేషన్ 2021 ప్రకారము పూర్తిగా నిషేదించి ప్లాస్టిక్ ఫ్రీజోన్ గా నిర్ణయించడమైనది. కావున నాగార్జున సాగర్ శ్రీశైలము టైగర్ రిజర్వు బండిఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ మరియు ఇతర ఎన్ క్లోజర్ నందు ముఖ్యంగా బండి ఆత్మకూరు రేంజిలోని ఓంకార క్షేత్రము నందలి దుకాణదారులు, ఆలయ సముదాయము నందు ప్లాస్టిక్ బదులుగా పేపర్ బ్యాగ్స్, జూట్ బ్యాగ్స్ వినియోగించ వలసినదిగా కోరడమైనది. సదరు ఆదేశాలను ఉల్లంఘించిన యెడల చట్ట ప్రకారము అపరాధ రుసుము క్రింద రూ.2000/- జరిమానను తగు రశీదు ద్వారా విధించబడుతుందని బండిఆత్మకూరు రేంజ్ ఆఫీసర్ జెడ్.నాసిర్ ఝూ తెలిపారు. కావున ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రకృతిని మరియు వన్యప్రాణుల సంరక్షణలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి, వన్యప్రాణులు ప్లాస్టిక్ ఆధారిత వస్తువులు తిని అనారోగ్యం పాలై మరణించకుండా, భూకాలుష్యాన్ని తగ్గించి అటవీ మరియు వనప్రాణుల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించగలరని జెడ్.నాసిర్ ఝూ బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పత్రికాముఖంగా ప్రజలను కోరడమైనది.

## మరో ఇద్దరు హమాస్ కమాండర్లను హతమార్చిన ఇజ్రాయెల్ సైన్యం

ఇజ్రాయెల్ - హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతున్నది. ఇప్పటి వరకు 11వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఖాన్ యూనిస్ బ్రిగేడ్‌లోని యాంటీ ట్యాంక్ యూనిట్ హెడ్ యాకోవ్ అషర్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.
హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతున్నది. ఇప్పటి వరకు 11వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఖాన్ యూనిస్ బ్రిగేడ్‌లోని యాంటీ ట్యాంక్ యూనిట్ హెడ్ యాకోవ్ అషర్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. అలాగే మహ్మద్ ఖమీస్ దబాబేష్‌ను సైతం చంపినట్లు తెలిపింది. దబాబేష్ ప్రస్తుతం హమాస్ రాజకీయ విభాగంలో పని చేస్తున్నాడు. అంతకుముందు అతను హమాస్ సాయుధ విభాగానికి చీఫ్‌గానూ సేవలందించాడు.

## యోగనిద్రనుంచి మేల్కొనున్న శ్రీమహావిష్ణువు

**- ముక్కోటి రోజు దైవదర్శనం అత్యుత్తమం**

**-స్వామిని దర్శించుకునేందుకు దేవతల ఆగమనం**




యాదాద్రి, డిసెంబర్22 శాంతాకారం భుజగశయనం, పద్మనాభం, సురేశం విశ్వాకారం, గగన సదృశం మేఘవర్ణం శుభాంగం లక్ష్మీకాంతం, కమలనయనం యోగి హృద్యానగమ్యం వందే విష్ణుం, భవభయహరం సర్వలోకైక నాథం!! ఏ మంచిపని ప్రారంభించినా దశమి ఏకాదశులకోసం ఎదురుచూడటం ప్రజలకు అలవాటు. ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో ముక్కోటికి ప్రాధాన్యం ఉంది. శ్రీమహా విష్ణువు యోగనిద్రలో ఉంటారని, నాటినుండి శ్రీహరిభక్తులు కామక్రోధాధులు వర్జించి ప్రయాణాలు చేయకుండా ఒకేచోట ఉండి శ్రీహరిని అర్చిస్తూ వస్తారు. ముక్కోటి ఏకాదశి రోజు శ్రీహరి యోగనిద్ర నుంచి లేస్తారని, ఆయన కోసం దేవతలంతా పరితపించి దర్శనం చేసుకుంటారని పురాణాలు
చెబుతున్నాయి. ఆరోజు 'శ్రీహరి' శేషతల్పం పైనుండి మేల్కొంటారు. ఏకాదశి నాడు స్వామి దర్శనం చేసుకుని రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళన మవుతాయని నమ్మకం. ఈ యోగ నిద్ర అనేది భూమి పై రాత్రి సమయాలు పెరుగుతాయి అన్నదానికి సూచన. తద్వారా ప్రజలలో నిద్రా సమయాలు పెరుగుతాయి. భవిష్యోత్తర పురాణంలో కృష్ణుడు ధర్మరాజుకు ఈ ఏకాదశి మహత్యం వివరించాడని ఉంది. ఏకాదశినాడు ఉపవాస నియమం లోకంలో స్థిరపడింది. ఈ ఏకాదశి ప్రజలలో ఉండే చైతన్యానికి ప్రతీక. ఏకాదశి అంటే పదకొండు. అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలు, మనస్సు కలిపి మొత్తం పదకొండు. వీటిని మనిషి తన అధీనంలోకి తీసుకువచ్చి వాటినన్నటినీ ఒకటిగా చేసి, అప్పుడు దేవునికి నివేదన చేయాలి. దీనివలన మనిషికి సహజంగా అలవడే బద్ధకం దూరమవుతుందని, రోగాలు దరిచేరకుండా ఉంటాయని, ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని ఒక నమ్మకం. విష్ణువు అంటే సర్వవ్యాపి అని అర్థం. అంటే విష్ణువు అనే పదానికి అంతర్లీనంగా సూర్యుడు అని అర్థం అన్నమాట. ఈ నెలలోనే ప్రకృతిలో, పర్యావరణంలో మార్పులు వస్తాయి. తద్వారా మన శరీరానికి జడత్వం వచ్చి, అనేక రోగాలు చుట్టుముడతాయి. ఉపవాసం వల్ల జీర్ణకోశం పరిశుద్ధమై, దేహం నూతనోత్తేజాన్ని సంతరించుకుంటుంది. ఇంద్రియనిగ్రహాన్ని కలిగిస్తుంది. బాహ్య ఉష్ణోగ్రతలకు అనుగుణంగా దేహం మార్పులు చెందుతుంది.

## ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

**ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని హోంగార్డుల వినతి**


హైదరాబాద్, డిసెంబ్22 ప్రజాభవన్‌లో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ప్రతి మంగళ, శుక్రవారం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రజా సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పింఛన్లు, ఇళ్లు, ఉద్యోగాలు ఇప్పించాలని పెద్ద ఎత్తున వచ్చిన జనాలు తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నారు. హోంగార్డులకు సంబధించి 250 మంది తమ సమస్యను ప్రజాభవన్‌లో అధికారులకు విన్నవించుకునేందుకు వచ్చారు. ఈ సందర్భంగా వారు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. 250 మంది హోంగార్డులం ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు విధులు నిర్వహించిన తర్వాత.. తమకు ఆర్డర్ కాపీ లేదని 2011లో తీసేశారని, 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమకు న్యాయం చేయాలని తిరగ్గా.. తిరగ్గా 2018లో మమ్మల్ని విధుల్లోకి తీసుకుంటామని మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరినీ ఆదుకుంటామని గతంలో మాకు రేవంత్ రెడ్డి, సీతక్క, భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని.. ఇప్పుడు తమను విధుల్లోకి తీసుకుంటారనే నమ్మకంతో ప్రజా వాని కార్యక్రమానికి వచ్చామని హోంగార్డులు చెప్పారు.

## కరీంనగర్-తిరుపతి రైలు: ప్రయాణికులకు గుడ్‌న్యూస్

ఢిల్లీ: కరీంనగర్ జిల్లా నుంచి తిరుపతికి వెళ్లాలనుకునే భక్తులకు శుభవార్త. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలు ఇకపై వారానికి నాలుగు రోజులపాటు నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది. ప్రస్తుతం ఆదివారం
, గురువారం మాత్రమే నడిచే ఈ రైలు ఇకపై వారంలో నాలుగు రోజులపాటు నడవనుంది. కాగా, బీజేపీ ఎంపీ బండి సంజయ్ చొరవతో ఇది సాధ్యమైంది.

## తెలంగాణలో 19 కరోనా ఆక్టివ్ కేసులు

భూపాలపల్లి మహిళకు కరోనా పాజిటివ్
టెస్ట్ కోసం పూణె ల్యాబ్‌కు నమూనా



వరంగల్, డిసెంబ్22: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాకు చెందిన గ్యాదరి యాదమ్మ (62) అనే మహిళకు కోవిడ్ - 19 పాజిటివ్‌గా నిర్దారణ అయ్యిందని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త వేరియంట్ జెడ్‌ఎన్ 1 వేరియంట్ నిర్ధారణ కోసం యాదమ్మ శాంపిల్స్ పుణెళికు పంపామన్నారు. ఎంజీఎంలో 50 పడకలు సిద్ధం చేశామన్నారు. ఈ వేరియంట్ చాలా ప్రమాదకరమని తెలుస్తోందని చంద్రశేఖర్ అన్నారు. కోవిడ్ కిట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. డబ్ల్యూహెచ్‌ఓ సూచనల ప్రకారం అంతా అప్రమత్తంగా ఉన్నామన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామన్నారు.
అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని.. ప్రజలు గ్రూపులుగా వెళ్ళవద్దని.. మాస్కులు తప్పకుండా వాడాలని చంద్రశేఖర్ సూచించారు. ÷ూగా కరోనా కొత్త వేరియెంట్ జేఎన్.1 దేశవ్యాప్తంగా ఆందోళనలు కలిగిస్తోంది. కేరళలో ఇప్పటికే ఒక కేసు నమోదవ్వడంతో జేఎన్.1 వ్యాప్తిపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వాతావరణంలో మార్పు కారణంగా ఫ్లూ, జ్వరం, జలుబు, వాసన లేకపోవడం వంటి లక్షణాలతో జనాలు పెద్ద సంఖ్యలో హాస్పిటల్స్‌కు క్యూ కడుతున్నారు. దీంతో కరోనా కొత్త వేరియెంట్ జేఎన్.1 వేరియంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు అప్రమత్తం చేస్తున్నారు.

## డాక్టర్. జి. రవికృష్ణ
## డాక్టర్ రవి కృష్ణకు జాతీయ ఐఎంఎ ఉత్తమ రాష్ట్ర అధ్యక్ష పురస్కారం.



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22. జనవాహిణి న్యూస్. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఈ సంవత్సరంలో డాక్టర్ జి. రవికృష్ణ రాష్ట్రంలో నూతనంగా వెయ్యి మంది వైద్యులను ఐఎంఏ సభ్యులుగా చేర్చుకోవడం తద్వారా మొత్తం రాష్ట్ర ఐఎంఎ సభ్యుల సంఖ్య ఇరవై వేలు దాటేలా చేసినందుకు, కొత్తగా ఆరు నూతన శాఖలు ప్రారంభించడంలో, పలు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహించినందుకు, ఐఎంఏ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, వివిధ వైద్య సేవా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహించిన దానికి గుర్తింపుగా జాతీయ ఐఎంఏ "ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ పురస్కారం" ఢిల్లీలో ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్ ప్రకటించారు. ఈనెల 27వ తేదీ తిరువనంతపురంలో నిర్వహించనున్న 98 వ జాతీయ ఐఎంఏ సదస్సులో ఈ పురస్కారాన్ని ఇవ్వనున్నారు. డాక్టర్ రవి కృష్ణ కు పురస్కారం ప్రకటించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎంఏ నాయకులు, సభ్యులు హర్షం ప్రకటించారు.

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్



తేది: 22-12-2023సింగరేణి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి: జిఎంలు పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) సింగరేణి రామగుండం-3 %ం% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆర్జీ-3 జీఎం శ్రీ ఎన్. సుధాకర రావు, ఏ పి ఏ జీఎం శ్రీ కే. వెంకటేశ్వర్లు లు కోరారు.
ఇట్టి వేడుకల్లో భాగంగా రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఉదయం 10 గంటలకు సింగరేణి జెండా ఆవిష్కరణ, అనంతరం ఓ సి పి -1, ఓసిపి-2, ఏ ఎల్ పి, జీడికే 10 గనుల స్టాల్స్ తో పాటు మెడికల్, పర్యావరణ, రెస్క్యూ, సేవా ఉత్పత్తుల తయారీ, కమ్యూనికేషన్స్, వివిధ రకాల తినుబండారాలతో కూడినటు వంటి స్టాల్స్ ను ప్రారంభించడం జరుగుతుంది. సాయంత్రం 6 గంటల నుండి జరిగే కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన, ముఖ్య అతిథుల ప్రసంగం, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సంస్కృతిక కార్యక్రమాలు, ఇందులో హైదరాబాద్ కు చెందిన ప్రత్యేక నృత్య కళాకారులచే నృత్య ప్రదర్శన, సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయబడతాయని తెలియజేశారు. కావున ఇట్టి వేడుకలకు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఆర్జీ-3 జిఎం శ్రీ ఎన్. సుధాకర రావు, ఏ పి ఏ జీ ఎం శ్రీ కె. వెంకటేశ్వర్లు లు తెలియజేశారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్




తేదీ: 22-12-2023 పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను తిరిగి బాధితులకు అప్పగింత : యస్.ఐ రామగిరి పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల లోకం కేసారం, గోదావరిఖని మరియు సెంటీనరీ కాలనీ గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు మొసలి రమేష్, గిరవెన శ్రావణ్ కుమార్ , లఖన్ కుమార్ వాళ్ళు దాదాపు నెల రోజుల క్రితం వారి యొక్క మొబైల్ ఫోన్లు పోయినాయి అని సిఈ ఇ అర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసినారు.
వారి యొక్క మొబైల్ ఫోన్లను ,(వివో మొబైల్ ఫోన్లను) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకొవడం జరిగినది. వాటిని వెంటనే ఈరోజు మొబైల్ ఫోన్ బాధితులను పిలిచి పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను %ఎవఱతీ% ఫోటోలో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేయగలరు అని ఎస్ఐ గారు తెలిపారు.

# ఈశాన్య గాలులతో పెరుగుతున్న చలి

మంచిర్యాల,డిసెంబర్22: ఈశాన్యం వైపు నుంచి వీస్తున్న చలిగాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలతో జనం చలితో వణికిపోతున్నారు. చలి ప్రభావం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై తీవ్రంగా ఉంది. గురువారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో కనిష్ఠంగా 6.6, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 7.5, నిర్మల్ జిల్లా పెంబిలో 8.7 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా గ్రేటర్ హైదరాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 13.6 డిగ్రీలు నమోదైంది.

# దేవాలయ భూమి కబ్జాకు యత్నం

### - రియల్ గుండాలను అడ్డుకున్న స్థానికులు

హైదరాబాద్,డిసెంబర్22: రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి పోచారం గుట్ట వద్ద శుక్రవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ యాజమాన్యం హనుమాన్ దేవాలయం కబ్జా చేసింది. గమనించిన స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. కబ్జా కోరులు జేసీబీల తో దేవాలయం భూమిని పదును చేయడానికి పనులు ప్రారంభించారు. స్థానికుల సమాచారంతో రంగ ప్రవేశం చేసిన నార్సింగి పోలీసులు ఇరు వర్గాలను చెదర గొట్టారు. రెండు జేసీబీల సీజ్ చేశారు. గుండాలు, ప్రైవేటు బౌన్సర్లు గతంలో స్థానికులపై రాళ్ల దాడి చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.

# పాఠశాలలకు క్రిస్మస్ సెలవులు

హైదరాబాద్,డిసెంబర్22: క్రిస్మస్‌ను పురస్కరించుకుని శనివారం నుంచి పాఠశాలలకు సెలవుఉల ప్రకటించాఉ. :క్రిస్మస్ పండుగ, బాక్సింగ్ డే, క్రిస్టమస్ ట్రైడ్ రెండు రోజు సెలవులను హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని పాఠశాలలకు ప్రకటించా(రు. తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాలు కూడా క్రిస్మస్, బాక్సింగ్ డేలకు సెలవులు పాటించనున్నాయి. తెలంగాణ రాష్ట్ర పోర్టల్ క్యాలెండర్ 2023 ప్రకారం, డిసెంబర్ 25, 26 తేదీలలో క్రిస్మస్, బాక్సింగ్ డేలకు సెలవులు ఉంటాయి. ఈ రోజులు 'సాధారణ సెలవులు' కింద జాబితా చేయబడ్డాయి. అయితే బ్యాంకులు ఒక్కరోజు మాత్రమే మూతపడనున్నాయి. కాగా, తెలంగాణ ప్రభుత్వం జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా సెలవు ప్రకటించింది.

# అంగన్‌వాడీలపై దుష్ప్రచారం

### - ఫుడ్‌కమిటీ చైర్మన్‌ను నిలదీసిన కార్యకర్తలు

మైదుకూరు,డిసెంబర్22(ఆర్ఎన్ఎ): మైదుకూరు పట్టణంలో రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ చిత్తా విజయ్ కుమార్ రెడ్డిని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిలదీశారు. రాష్ట్రంలోని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లను దోషిలుగా వీడియోలు చిత్రీకరించడం సబబు కాదని అన్నారు. శుక్రవారం చిత్త విజయ్ కుమార్ రెడ్డి కారును అడ్డుకున్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మీరు తీస్తున్న వీడియోలలో అంగన్వాడీ కార్యకర్తలకు రూ.6వేలు కూడా ఎక్కువే అంటూ వీడియో పోస్ట్ చేయడం సబబు కాదని అన్నారు. వెంటనే అంగన్వాడీలకు క్షమాపణ చెప్పాలంటూ నిలదీశారు. స్పందించిన చిత్తా విజయ్ కుమార్ రెడ్డి నేను తీసిన వీడియోను మీకు ఎవరో కట్ చేసి పంపారంటూ సమాధానం ఇచ్చారు. నేను అంగన్వాడి కార్యకర్తలకు అనుకూలంగా ఉంటానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా మాట్లాడి అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు న్యాయం జరిగేలా చూస్తానంటూ హామీ ఇచ్చారు. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు శాంతించారు. కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, సిపిఎం, సిపిఐ, ఎంఆర్పిఎస్ నేతలు పాల్గొన్నారు.

# మార్టూరులో జాతీయ రహదారిపై రాస్తారోకో

ఒంగోలు,డిసెంబర్22: అంగన్వాడీల ప్రధాన సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని అంగన్వాడీలు స్పష్టం చేశారు. అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక దీక్ష శుక్రవారంతో 11వ రోజుకు చేరుకుంది. మార్టూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శిబిరానికి అంగన్ వాడీలు పెద్ద సంఖ్యలో వచ్చి నిరసనలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అంగన్ వాడీలు రాస్తారోకో చేపట్టడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది.

శ్రీకాకుళం నుండి తిరుపతి వెళుతున్నమత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కాన్వాయ్ అంగన్వాడీలు జాతీయరహదారిపై రాస్తారోకో చేస్తున్న సమయంలో ట్రాఫిక్ లో చిక్కుకు పోయింది. మంత్రి కాన్వాయ్ కి చెందిన పోలీస్ లు వెంటనే రాస్తారోకో నిలిపి వేయాలని అంగన్ వాడీలను హెచ్చరించారు. తమ డిమాండ్ల పరిస్కారం

# ఉద్రిక్తంగా మారిన అంగన్వాడీ ధర్నా









కంభం, ప్రకాశం జిల్లా

కంభం లో 11వ రోజున కందులాపురం కుడలిలో జాతీయరహదారిపై ధర్నా నిర్వహించిన, అంగన్వాడి మహిళలకు వీరికి మద్దతు తెలిపిన,

ప్రజాసంఘాల నాయకులు వివరాలలోకి వెళితే కంభం మండలంలోని కందులాపురం కుడలిలోని జాతీయరహదారిపై అంగన్వాడి కార్యకర్తలు మహా ధర్నా చేపట్టారు వారికి జరేగే అన్యాయానికి రోడుపైకి వచ్చి వీర మహిళల వలె ప్రభుత్వంపై చిందులు తొక్కారు, గతంలో పాదయాత్ర చేస్తూ అంగన్వాడి మహిళలకు మా ప్రభుత్వం వచ్చిన పిమ్మటే రాష్ట్రంలోని అంగన్వాడీ మహిళల సమస్యలన్నీ ఏడాదిలోపే తీరుస్తానని, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారు, మాట తప్పను మడమతిప్పను అని అన్న ఈ ముఖ్యమంత్రి ఈరోజు మా పట్ల మాట తప్పారని, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ ఆయాలకు ఇచ్చే వేతనం 7వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చే నిత్యవసర సరుకులు సరిపోక ఆయమ్మ వేతనంలోనే కొన్ని నిత్యవసరకులు కొనాల్సి వస్తుంది, అని తెలిపారు. అందుకని ప్రభుత్వం మా వేతనాలను పెంచాలని మేము డిమాండ్ చేస్తున్నాము, అని అన్నారు ప్రభుత్వం దీనిపై స్పందించడం లేదు మంత్రులకు లక్షలాది రూపాయలు వేతనాలు ఇచ్చే ఈ ప్రభుత్వం పనిచేసే వారమైన మేము వేతనాలను పెంచమని అంటే ప్రభుత్వం నల్ల ముఖం పెట్టుకుంటుంది. అయ్యా మేము ప్రభుత్వాన్ని కోరేది, మా వేతనాలని పెంచమని అంగన్వాడి కేంద్రాలకు వచ్చే నిత్యవసర సరుకులు నాణ్యతతో ఇవ్వాలని, మా వేతనాలలో మేము ఖర్చుపెట్టి అంగన్వాడి కేంద్రాలలో వండి పెట్టలేము, మాకు ఇచ్చే వేతనం ఎంతో తక్కువ అందులో కొద్దిగా సరుకులు కొనడానికి వెళితే, మా కుటుంబాలు గడవడం కూడా కష్టమైపోతుంది, 11 రోజులు అయినా కూడా ప్రభుత్వం మాపై కరుణించడం లేదు, సంబంధిత అధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రి వెంటనే మా గోడును విని మా కష్టాలను గమనిస్తూ, వెంటనే మా డిమాండ్లను నెరవేర్చాలని, అంగన్వాడి కేంద్ర మహిళలు కోరుతూన్నారు,సిఐటియు నాయకులు అన్వర్ భాష మాట్లాడుతూ అంగన్వాడిమహిళలను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో పాదయాత్ర చేస్తూ, అంగన్వాడి మహిళలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి, ఈ రకమైన మనోవేదనకు గురి చేస్తూ, వారికి ఎంతో ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు, మేము అడిగింది మాకు ఇచ్చే కనీస వేతనం సరిపోక వేతనాలు పెంచమని, ప్రభుత్వాన్ని మేము చిన్నపిల్లల కోసం ఎంతో శ్రమిస్తున్న మాకిచ్చే వేతనాలు కొద్దిగా పెంచమని అంటే ప్రభుత్వానికి ఎంతో భారంగా అనిపిస్తుంది,ఈ ధర్నాలో భాగంగా పోలీసు వారు ఎటువంటి అవాంఛనీయ, సంఘటనలు జరగకుండా, ఎస్ ఐ పులి. రాజేష్ చాకచక్యంగా చెదరగొట్టి వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించారు.

## నారాయణ స్కూల్ లో శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం.

డోన్ : పట్టణం లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ స్కూల్ గ్రూప్ ఆఫ్ కోఆర్డినేటర్ రూపోక్ష్, ఆరై దుర్గ లక్ష్మి, ప్రిన్సిపల్ నాగరాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో గొప్పతన్నాని పేర్కొన్నారు. అతను డిసెంబర్22,1887 మద్రాసులో జన్మించాడనీ, అతను కుప్ప స్వామి శ్రీనివాసం అయ్యంగార్, కుమలతమ్మ దంపతులకు జన్మించారు. "ది మ్యాన్ ఆఫ్ ఇన్ఫినిటీ "అనే బిరుదుతో పురస్కరించుకోవడం జరిగిందనీ, ఆయన జన్మదినాన్ని గణిత దినోత్సవం గా జరుపుకుంటారని విద్యార్థుల కు తెలుపుతూ, విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను తిలకించి అభినందించారు.

# గ్రామ కంఠ స్థలాలను కాపాడండి-సిపిఐ.



డోన్

శుక్రవారం నంద్యాల జిల్లా జాయింట్, కలెక్టర్ రాహుల్ రె డ్డిడోన్ కు వచ్చిన సందర్భంగా డోన్ మండలంలోని దాదాపు 42 గ్రామాల్లో ప్రభుత్వ గ్రామ కంఠల్లో పశువులు గొర్రెలు మేకలు తదితర జీవాలు మేపుకోవడానికి ఉంచినటువంటి పొలాలను అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు భూ దందాలకు పాల్పడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి ఎస్ పులి శేఖర్, పట్టణ కార్యదర్శి బి నారాయణ, సహాయ కార్యదర్శి వరదరాజులు, హుస్సేన్ పీరా, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సిద్ధార్థ, లు కలిసి వినతిపత్రం జాయింట్ కలెక్టర్ కు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రధానంగా కనుగొన్న గ్రామంలో ఉన్న 260 సర్వే నెంబరు లో దాదాపు 300 ఎకరాలకు పైగ గ్రామ కంఠం ఉందన్నారు. అయితే ఈ మధ్యకాలంలో పశు వుల మేపుకోవడానికి వెళ్లిన వారిని మా పొలాల దగ్గరికి వచ్చారని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ తిడుతూ పోలీసుల ద్వారా కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. చాలామంది భూమిలేని పేదలు గొర్రెలను మేకలను పోటీలను మేపుకుంటూ కుటుంబాలను పోషిస్తున్నారని వారన్నారు. అయితే పశువుల మేపుకునేటువంటి ప్రభుత్వ భూములను అధికార పార్టీకి సంబంధించిన నాయకులు కబ్జా చేయడానికి తక్షణమే అధికారులు స్పందించి ఆపి యధావిధిగా పశువులు మేపుకుంటున్నటువంటి వారికి ఆ పొలాన్ని కేటాయించే విధంగా జాయింట్ కలెక్టర్ కృషి చేయాలన్నారు. అదేవిధంగా చనుగొండ్ల గ్రామంలో డబ్బులు తీసుకొని ఒకరు భూమిని మరొకరికి ఎక్కించి రైతుల మధ్య తగాదాలను దారి తీసే విధంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ రెడ్డి స్పందిస్తూ... ఆర్డిఓ వెంకట రెడ్డి కి డిప్యూటీ ఎమ్మార్వో కి ఈనెల 27వ తేదీలోపు నాకు రికార్డ్ తో సహా పూర్తి సమాచారం కావాలని వారికి ఆదేశించారని వారు తెలియజేశారు.

## ఘనంగా గణితశాస్త్ర దినోత్సవ వేడుక



కంభం,ప్రకాశం జిల్లా

కంభం స్థానిక వాసవి విద్యానికేతన్ నందు, శుక్రవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని, గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో భాగంగా 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని 100 కు పైగా ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్య క్రమానికి వాసవి విద్యా సంస్థల అధినేత గోళ్ళ.రత్నం(బాబు) ముఖ్య అతిదిగా పాల్గొని, విద్యార్థులను రామానుజన్ గురించి, గణితంలో వారు చేసిన అద్భుతాల గురించి, గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గురించి, చదువు తో పాటు, నిత్య జీవితంలో గణిత శాస్త్రం ఎంతగా దోహదపడుతుందో విద్యార్థినీ. విద్యార్థులకు వివరించి చెప్పారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు రామానుజన్ గురించి, గణిత శాస్త్రం గొప్పదనం గురించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ నమూనాలను తిలకించారు, వారిని అభినందించారు. అలాగే ఈ కార్య క్రమంలో వాసవి విద్యానికతన్ ఆఫ్ కరస్పాండెంట్ కల్పనా, ప్రిన్సిపాల్ బిందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బైసాని రామకృష్ణకు గౌరవ డాక్టరేట్ పురస్కారం




కంభం,ప్రకాశం జిల్లా కంభం ఎల్ కోట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ప్రముఖ మోటివేషన్ స్పీకర్ బైసాని.వెంకట రామకృష్ణను డాక్టరేట్ పురస్కారం వరించింది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పాఠశాల విద్యార్థుల సృజనాత్మక, ఉద్వేగ ప్రజ్ఞ అభ్యసనంపై చూపే ప్రభావం అనే అంశంపై

పరిశోధన చేసి మనస్తత్వశాస్త్రం నుండి పీహెచ్.డి పూర్తి చేసినందుకు ఆయన డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నట్లు నాగార్జున విశ్వవిద్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# కూకట్ పల్లి లుల్లు మాల్ లో ఫైర్ స్టోన్ గ్రిల్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







అభ్యుదయం - కూకట్ పల్లి (డిసెంబర్ 22)బీ- హైదరాబాద్ నగరంలోని ఆహారప్రియుల కోసం నగరంలో పేరెన్నికగన్న లులూమాల్‌లో ఒక సరికొత్త ఫైర్ స్టోన్ గ్రిల్ బఫే రెస్టారెంట్ ప్రారంభమైంది.దిగుమతి చేసుకున్న ఓల్కనిక్ స్టోన్ మీదే ఇందులోని వంటలన్నీ చేయడంతో.. దాని ఫ్లేవర్‌తో కలిసి ఒక సరికొత్త రుచి ఇక్కడి వంటకాలకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఒకేసారి 200 మందికి పైగా ఇక్కడ కూర్చుని ఈ రుచులను ఆస్వాదించవచ్చు అని. అంతర్జాతీయంగా పేరెన్నికగన్న షెఫ్‌లను తీసుకొచ్చి, అన్నిరకాల ఆహారపదార్థాలను సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ ఉన్నవాటిలో 60% మాంసాహార, 40% శాకాహార వంటకాలు ఉంటాయి. ఇక్కడి ఇంటీరియర్ డిజైనింగ్ కూడా ఫైర్ స్టోన్ కాన్సెప్ట్ ఆధారంగా చేయడంతో విభిన్నమైన లుక్ కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, రెస్టారెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తదితరులు పాల్గొన్నారు. ఓల్కనిక్ స్టోన్ మీద వండటం వల్ల ఆహారంలో కొవ్వు పదార్థాలు తగ్గడంతో పాటు, సహజమైన రుచి యథాతథంగా ఉంటుంది. ఇందులో అజినొమాటో లేదా ఎంఎస్‌జీ లాంటి సాల్ట్‌లను రుచికోసం వాడాల్సిన అవసరం ఉండదు. ఇక్కడి మెనూలో ప్రధానంగా వెల్కం డ్రింక్, సూప్‌లు, సలాడ్‌లు, శాకాహార, మాంసాహార స్టార్టర్లు, మెయిన్ కోర్స్, ఇండియన్ బ్రెడ్స్ అన్నీ ఉంటాయి. మెయిన్ కోర్స్ అయిన తర్వాత డెజర్ట్ వెరైటీలలో మీకు నచ్చినవాటిని ఎంచుకునేందుకు అనేక రకాలుంటాయి. సూర్యదేవర అజయ్, సూర్యదేవర శ్రీలక్ష్మి, గౌతమ్ ఈ రెస్టారెంటు భాగస్వాములు. రెస్టారెంటు ప్రారంభోత్సవం సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ, "కొండాపూర్‌లో మా మొదటి రెస్టారెంట్ గతంలో ప్రారంభించాం అని. ఇది రెండోది కూకట్‌పల్లి ప్రాంతంలోనే కాక, నగరంలో కూడా దాదాపు ఎక్కడా 187కు పైగా రకాలు బఫేలో ఉండటం నేను చూడలేదు. క్యాబేజి, యాపిల్ బేస్డ్ సలాడ్ కూడా ఇక్కడే మొదటిసారి ప్రవేశపెడుతున్నాం. దీన్ని ఐదు రకాల విభిన్న సాస్‌లతో తీసుకోవచ్చు. అలాగే గ్రీన్ మింట్, రెడ్ చట్నీలతో తినొచ్చు. కొండాపూర్‌లో పిల్లల పుట్టినరోజులు, ఆడవాళ్ల కిట్టీ పార్టీలతో పాటు.. కార్పొరేట్ సమావేశాల్లోనూ ఇది బాగా ప్రసిద్ధి చెందింది. రాబోయే సంవత్సరంలో హైదరాబాద్ నగరంతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో మరికొన్ని బ్రాంచిలు ప్రారంభించాలన్న యోచనలో ఉన్నాం" అని తెలిపారు. రెస్టారెంటులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రుచులను ప్రవేశపెట్టారు. స్పానిష్, ఫ్రెంచ్, మెక్సికన్ లాంటి అనేక రుచులను ఇక్కడ ఆస్వాదించవచ్చు. వాటితో పాటు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన వివిధ రుచులు కూడా ఇక్కడ అందుబాటులో ఉంటాయి. మాంసాహారంలో కేవలం చికెన్, మటన్ చేపలు ఉంటాయి తప్ప బీఫ్, పోర్క్ లాంటివి ఉండవు. లులూ మాల్‌లోని మూడో అంతస్థులో ఉన్న ఈ రెస్టారెంటు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంటుంది.

# సంపాదకీయం

## ప్రైవేట్ వ్యవహారంలా పార్లమెంట్ సమావేశాలు

ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలు కూడా ఎలాంటి ప్రయోజనకరంగా లేకుండా ముగిసాయి. ఒకరోజు ముందే ముగించడం ద్వారా..అధికార బిజెపి మమ అనిపించింది. మూకుమ్మడిగా ఎంపిలను సభనుంచి వెలివేయడం ద్వారా బిజెపి మరో చరిత్ర సృష్టించింది. మొత్తంగా సమస్య ఏదైనా కావచ్చు..చర్చించడానికి
వారు సిద్దంగా లేరని రుజువు చేసుకున్నారు. సమస్య ఏదైనా చర్చించడమే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. ఓ రకంగా ఇది అధికార విపక్షాల ఉమ్మడి వైఫల్యంగా చెప్పుకోవాలి. ఇరు పక్షాలు పంతాలకు, పట్టింపులకు పోయి సభా సమయాన్ని వృధా చేయడంతో పాటు, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఎవరికి వారు సమస్యలపై చర్చకు ముందుకు రావడంలేదు. విపక్షాలకు సమాధానం ఇవ్వకుండా అనుకున్న బిల్లులను ప్రవేశ పెట్టి ప్రభుత్వం చేతులు దులుపు కుంటూ వస్తున్నా గమనించడం లేదు. ప్రధాని మోడీ సభకు రాకుండా, చర్చలో పాల్గొనకుండా ఉండడం అలవాటు చేసుకు న్నారు. అనేకానేక కార్యక్ర మాల్లో ఆయన బిజీగా ఉంటూ రానున్న ఎన్నికలపై దృష్టి సారించారు. నిజానికి పార్లమెంటులో ఉండి సమస్యలపై చర్చించి, సమాధానం ఇవ్వాల్సిన పెద్దాయన ఇంత బాధ్యతా రహితంగా ఉండడడం సరైనదేనా అన్నది ప్రజలు ఆలోచించాలి. ప్రజాసమస్యలు చర్చించడానికి అత్యున్నత వేదిక అయిన పార్లమెంట్ ఇలా వృధాగా ముగియడం వల్ల నష్టపోతున్నది ప్రజలే. అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీయడానికి వీలు కల్పించే అవకాశం ఉన్నా..ఆందోళనలతో సభా సమయాన్ని వృధా చేసుకున్న విపక్షాలను కూడా క్షమించరాదు. తాము



పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా విపక్షాలు చర్చలకు అవకాశం ఉన్న అంశాలను, అవకాశాలను వదులుకుంటున్నారు. గెలిపించాం కదా అని తమ ఇష్టానుసారం పార్లమెంట్‌ను నడిపించాలని చూశారు. ఇరుపక్షాలు ఉడుంపట్టుతో ఈశీతాకాలపార్లమెంట్ సమావేశాలు కూడా ఎలాంటి చర్చలు లేకుండా ముగిశాయి. మొత్తంగా చర్చకు అవకాశం కల్పించరాదన్న ధోరణిలో అధికార బిజెపి ఉంటే..చర్చ చేయకుండా రచ్చ చేసి బయటకు రావాలన్న విపక్షాల ధోరణి కారణంగా ప్రజలు బిక్కమొహం వేయాల్సి వచ్చింది. అందుకే ఇరుపక్షాల తీరు ఆందోళన కరంగా ఉంటోంది. ప్రజల సమస్యలను చర్చించాల్సిన చట్టసభల్లో అలాంటి ప్రయత్నాలు జరగడం లేదని వరుసగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు రుజువు చేశాయి. ఎదుటి వారి విమర్శలకు ప్రతి విమర్శలు చేయడమెలా అన్న వ్యూహంలో సాగుతున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఏనాడూ చర్చకు అవకాశం రావడం లేదు. విపక్షం అంటే విమర్శించడం..అధికార పక్షం అంటే సమాధానం దాట వేయడం అన్న చందంగా మన చట్టసభలు సాగుతున్న తీరు పార్లమెంట్ వ్యవస్థకు మచ్చగా మారుతున్నది. పార్లమెంటును దేవాలయంగా పోల్చిన నేతలు దానిని అపవిత్రం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం విపక్షాల బాధ్యత. దానిపై చర్చించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఈ రెండూ నెరవేరకుండానే పార్లమెంట్ సమావేశాలు సాగుతున్న తీరు ప్రజలను ఆవేదనకు గురి చేస్తోంది. అధికారంలో ఉన్నవారే పెద్ద మనసుతో, పట్టువిడుపుల ధోరణిని ప్రదర్శించడం వల్ల ప్రజలకు మేలు జరుగు తుంది. కానీ ఇరు పక్షాలూ భీష్మించుకొని పార్లమెంటరీ ప్రతిష్టంభనకు కారణమైతే అందుకు ప్రజలు ఏమను కోవాలి. ఎందుకు ఓటేసామని అనుకోవాలి. ఇలాంటి వారిని తాము చట్టసభలకు ఎందుకు పంపామా అని తలదించుకోవాలి. ఇలాంటి వారిని ఎన్నుకోవడం అవసరమా అని ఆత్మపరిశీలన చేసుకోవాలి.ఈసారి కూడా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు పెద్దగా ఎలాంటి చర్చ లేకుండా ముగించేయడం ఓ రకంగా అధికార బిజెపి అహంకారానికి అద్దం పట్టాయి. అలాగే విపక్ష సభ్యుల మొండి వైఖరిని ప్రస్ఫుటం చేశాయి. పార్లమెంట్
భద్రతపై చర్చకు పట్టుబట్టడం తప్ప విపక్షాలు సాధించింది కూడా ఏమీలేదు. ఏ పార్టీ అధికారం లో ఉన్నా భద్రత విషయంలో అప్రమత్తత అన్నది భద్రతాబలగాలు చూసుకుంటాయి. భద్రతా బలగాలు ఎల్లవేళలా అప్రమత్తంగానే ఉంటారన్నది పార్లమెంట్ సభ్యులు తెలుసుకోవాలి. కాపలాకాస్తున్న భద్రతా బలగాలు తమ ప్రాణాలను ఒడ్డి సభ్యులను రక్షిస్తుంటారు. అయితే అప్పుడప్పుడు అనుకోని సంఘటనలు జరుగుతాయి. ఈ సమావేశాల సందర్భంగా ఓ ఇద్దరు దుండగులు చేసిన దుశ్చర్యను పట్టుకుని పార్లమెంట్ సమావేశాలనే ప్రతిష్టంభన చేయడం ద్వారా విపక్షం తన బాధ్యతను విస్మరించింది. అధికార పార్టీ కూడా ఇదే కోరుకుంది. చర్చకు వారెప్పుడూ సిద్దంగా లేకపోవడం ఈ పదేళ్ల కాలం నుంచి చూస్తున్నాం. ఇకపోతే ప్రభుత్వానికి ఎలాగూ ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదు. కనీసం విపక్షం అయినా వ్యూహాత్మకంగా వ్యవహరించలేక పోయింది. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సర్కార్‌ను నిలదీయడంలో విఫలమయ్యారు. అధికార పక్షం కోరుకున్నట్లుగానే రచ్చచేసి సమావేశాలకు అర్థం లేకుండా ముగించేశారు. ప్రజల సమస్యలపై చర్చించాలన్న లక్ష్యం లేకుండా సమావేశాలు సాగుతున్న తీరు చూస్తుంటే... ఎందుకీ పార్లమెంట్ సమావే శాలు అని అనుమానం కలుగుతోంది. నిరంతరం సభను స్తంభింపచేయడమే తమ విజయమని విపక్షాలు భావిస్తున్నట్లుగా ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాల్సిన అత్యున్నత వేదిక తన బాధ్యతను చేపట్టడంలో విఫలమవుతోందా అని ఆలోచించే సమయం వచ్చింది. కరోనా మళ్లీ విజృంభి స్తోంది. ప్రజలకు కేంద్రం మరోమారు హెచ్చరికలు చేసింది. కరోనా కేసులు పెరగడం ప్రపంచాన్ని ఆందోళన కలిగిస్తోంది. దీనిపై చర్చకు పట్టు బట్టాల్సింది. ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీరేట్లు, జిఎస్టీ వడ్డింపులు తదితర ఎన్నో సమస్యలను ప్రజలు ఎదుర్కొంటు న్నారు. వీటిపై ప్రభుత్వాన్ని నిలదీసేలా సమస్యలపై చర్చకు వ్యూహం లేకుండా విపక్షం వ్యవహరించడం సిగ్గుచేటు. మొత్తంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కూడా ఎలాంటి ఫలితాలన్ని చూపకుండా పోయాయనే చెప్పుకోవాలి. చట్టసభల్లో చర్చల కన్నా వాదోపవాదాలు, గందరగోళాలే ఎక్కువ సమయం వృధా జరుగుతోంది.

# పివి సంస్కరణలే నేటికీ దిక్సూచి

- దేశగతిని మార్చిన అపర మేధావి
- భారతరత్న ఇవ్వకుండా సంకుచిత రాజకీయాలు
- నేడు పివి వర్ధంతి సందర్భంగా...



హైదరాబాద్,డిసెంబర్22 భారతదేశ ఆర్థిక స్థితిగతులను అనూహ్యంగా మార్చి పారిశ్రామిక ప్రగతికి గేట్లు తెరిచిన ఆర్థిక సంస్కర్త దివంగత పివి నరసింహారావు. అందుకే దేశం ఇవాళ విదేశాలతో పోటీ పడేలా చేయడం తన దూరదృష్టితో నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన డిసెంబర్ 23న మరణించారు. ఆయన మరణంతో దేశం గొప్ప మేధావిని కోల్పోయింది. ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకు న్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి చెప్పుకోక తప్పదు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగినవారు బహు అరుదుగా ఉంటారని పివి తనరాజకీయ జీవితంలో నిరూపిం చారు.

అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా బహు అరుదు. ఓ మహానుభావుడు రాకుంటే భారత ఆర్థికస్థితి ఏమయ్యేదో అన్న ఆలోచన లేకుండా అలాంటి మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. నిజానికి ఎక్కడో వరంగల్ జిల్లా వంగరలో పుట్టి దేశానికి దిక్సూచిగా అయిన తీరు గమనిస్తే ఎక్కడా ఆయన రాజకీయాలు చేయలేదు. రాజకీయాలు ఆయన అవసరాన్ని గుర్తించాయి. ఇందిర అయినా...రాజీవ్ అయినా ఆయనలోని అపార ప్రతిభను గుర్తించి చేరదీసారే తప్ప
మరోటి కాదు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత ఉన్న అరుదైన నేతల్లో పివి ముందుంటారు. ఆయన స్వార్థం కోసం ఏనాడూ రాజకీయాలు చేయలేదు. అలాగే ఆయనలోని స్వార్థం దేశానికి మంచి చేయాలన్న తపన తప్ప మరోటి కాదు. రాజకియాల్లో రాణించడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూ..ఎదుటి వారిని బురిడీ కొట్టించడం....అవసరమైతే ప్రత్యర్థులను మట్టుపెట్టడం లాంటి నేటి రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడు దివంగత పివి నరసింహారావు. ఆయన ప్రధాని గా ఉన్నకాలంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణలే ఇవాళ దేశానికి అన్నం పెడుతున్నాయి. మన యువత విదేశాలకు ఉద్యోగాల వేటకు వెళ్లగలు గుతుదన్నారు. ఆయన రాజకీయాల్లో స్వశక్తితతో,ప్రతిభతో రాణించారే తప్ప అడుగులకు మడుగులు ఒత్తి రాలేదు. ఆ మహానభావుడు మన తెలుగు వాడైనందుకు మనమంతా గర్వపడాలి. అలాంటి రాజకీయవేత్త ఒకరు భారత ప్రధాని అయినందుకు మనమంతా ఎంతో అదృష్ట వంతులం. అలాంటి వ్యక్తిని నీచాతినీచంగా అవమానించిన ఘనత కాంగ్రెస్‌ది, దాని అధినేత్రి సోనియాది. పివి కాంగ్రెస్‌కు ఎంతో పేరు తెచ్చారు. ఆయన పాలనా సంస్కరణలతో దేశానికి అలాగే కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో లిఖించదగ్గ ఘట్టాలను అందించారు. సానుకూల, ప్రతికూల రాజకీయాలను ఆమూలాగ్రం ఔపోసన పట్టిన ఘటికుడు ఆయన. అందుకే వాటిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పాలన చేసి..తిరుగలేని నేతగా రుజువు చేసుకున్నారు. నిజానికి పివి హయాం తరవాత సంకీర్ణాలు మొదలయ్యాయి. పివి కూడా ఆనాడు సంకీర్ణ రాజకీయాలకు తెరతీసి ఉంటే దేవేగౌడ స్థానంలో మళ్లీ పివియే ప్రధాని అయ్యేవారు. తనకున్న స్థానాలతో తానే మరోమారు ప్రధానిగా అయ్యేందుకు సంకీర్ణ రాజకీయాలు నెరపి ఉంటే భారత చరిత్ర మరోలా ఉండేది.

ఆయనకు ఆనాడు ఈ ఆలోచన రాక కాదు. కానీ కుళ్లు రాజకీయాలు మోయడం ఇష్టం లేకే ఆయన అలాంటి ప్రతిపాదనలు చేసి ఉండక పోవచ్చు.అయినా ఆయన పాలనా కాలం ఓ స్వర్ణయుగం. ముఖ్యమంత్రిగా, కంద్రమంత్రిగా, ప్రధాన మంత్రిగా,ఆర్థిక సంస్కరణ లను అద్వితీయంగా అమలుపరిచిన పాలనాదక్షుడు పీవీ నరసింహరావు. అందుకే బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన చరిత్ర పుటల్లో నిలిచిపోతారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ,ఊహించని రీతిలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ సరళీకరణ విధానాన్ని రూపొందించి భారత్‌కు మార్గాన్ని చూపారు. ఇప్పుడా మార్గంలోనే మన ఆర్థిక వ్యవస్థ నడుస్తోంది. ఆయన చూపిన బాట నుంచి పక్కకు తప్పినప్పుడల్లా మళ్లీ సంక్షోభాలు ఎదుర్కొంటున్నాం. పీవీ జీవిత కాలంలో అనేక సందర్భాలలో, ఆయనను తక్కువగా అంచనా వేసిన కాంగ్రెస్ ఇక ఎప్పటికీ కోలుకోదు. ఆయనకు చేసిన అవమానం అంతాఇంతా కాదు. కానీ పదవుల కోసం వెంపర్లాడే వారు పివిని ఆవమానించినా పట్టించు కోకుండా మిన్నకుండి ఇవాళ ఆయన గురించి మాట్లాడుతున్నారు. ఆయనను భారతరత్నతో గౌరవించాలన్న డిమాండ్ ఉన్నా...సంకుచిత రాజకీయాల కారణంగా దూరం పెట్టారు.

# అమరావతి..పోలవరంల కథ కంచికేనా?

## వైసిపి రాజకీయంతో కదలని ప్రాజెక్టులు - మూడు రాజధానులతో ముచ్చటతో రాజధానికే ఎసరు

అమరావతి,డిసెంబర్22
అమరావతి రాజధాని ఉద్యమానికి దీటుగా రాయలసీమ, ఉత్తరాంధ్రలో కృత్రిమ ఉద్యమాలను ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభించాక కూడా ..మూడు రాజధానుల కల సాకారం కాలేదు. ఐదేళ్లు కావస్తున్నాయి. మరోమారు ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. అయినా రాజధాని సమస్య తేలలేదు. పోలవరం పూర్తి కాలేదు. 'అమరావతి వద్దు - మూడు రాజధానులు ముద్దు' అని నినాదాలు చేయిస్తున్న వారు..చేసిన వారు కూడా ఇప్పుడు రాజధాని ఏదంటే చెప్పలేని దుస్థితిలో ఉన్నారు. కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేస్తే చాలు రాయలసీమ అంతా అభివృద్ధి చెందుతుందని ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నాలు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు దాటుతోంది. రాయల సీమలో అభివృద్ధికి సంబంధించి ఒక్క ప్రతిపాదన కూడా పురుడు పోసుకోలేదు. కొత్తగా ఒక్క పరిశ్రమకు కూడా శంకుస్థాపన జరగలేదు. నిజానికి రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ముందుగా సాగునీటి వసతులు పెంచాలన్న డిమాండ్‌ను పక్కన పెట్టారు. ఆర్భాటంగా ప్రకటించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పురిట్లోనే ఆగిపోయింది. ఈ పథకాన్ని చేపట్టడానికి వీల్లేదని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ తేల్చి చెప్పింది. రాయలసీమ అభివృద్ధిని కాంక్షించే మేధావులకు ఈ అంశం పట్టడం లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్ వేసింది. ఈ వివాదాన్ని పరిష్కరించుకునే ప్రయత్నం మాత్రం చేయరు. రాయలసీమ మేధావులు కూడా ఈ విషయమై ముఖ్యమంత్రిని ప్రశ్నించడం లేదు. రాష్ట్రప్రజలంతా చెల్లించే పన్నులతో అమరావతినే అభివృద్ధి చేస్తే మిగతా ప్రాంతాలు ఏం కావాలని మంత్రులు ప్రకటనలు చేస్తూ వచ్చారు. ఇదంతా కేవలం జగన్ ఆదేశాలతోనే అని అనుకోవాల్సిందే. అందుకు తగ్గట్లుగా సమావేశాలతో ప్రజల్లో ప్రాంతీయ వాదాలను ఉసిగొల్పుతూ వచ్చారు. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసారు. అమరావతి రైతుల ఉద్యమం ప్రజల్లోకి వెళ్లడంతో కొత్త తరహా ఎత్తుగడలు వేసారు. అయిదేళ్ల క్రితం అన్ని రాజకీయపార్టీలూ అంగీకరించి నిర్మాణాలను కూడా ప్రారం భించిన రాజధాని అమరావతిని వివాదాస్పదం చేశారు. కులగజ్జి అంటూ రచ్చ చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలంటే మూడు రాజధానులు ఉండాలనే ఆచరణ సాధ్యం కాని విధానాన్ని తెరమీదకు తెచ్చా రు. విశాఖలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటు చేస్తే రాయలసీమ ఎలా అభివృద్ధి చెందుతుందో ఆందోళన చేస్తున్నవారు చెప్పడంలేదు. హైదరాబాద్‌లో అభివృద్ధి అంతా సైబరాబాద్‌లో కేంద్రీకృతం అవుతో ంది. బడా వ్యాపారసంస్థలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు కొలువుదీరడమే ఇందుకు కారణం అని వాదించారు. ఈ వాస్తవాన్ని మరుగు పరచి, ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా అభివృద్ధిని పక్కన పెట్టారు. బటన్ నొక్కడం, డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా ఐదేళ్లుగా కాలయాపన చేశారు. ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానులను అభివృద్ధి చేయాలని ఉంటే... తన వద్ద ఉన్న కార్యాచరణ ప్రణాళిక ఏమిటో చెప్పాలి. అమరావతికి భూములు ఇచ్చిన రైతుల సమస్యను పరిష్కరించకుండా మూడు రాజధానుల విషయంలో ప్రకటనలు చేయడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే నీటివనరులు ఉండాలి. పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఏర్పాటు కావాలి. వీటిపై ముందు దృష్టి పెట్టకుండా భ్రమలు కల్పించడం తగదు. పోలవరం అడుగు కూడా పడలేదు. ఈ పదేళ్ల కాలంలో పోలవరం పూర్తి చేయకపోవడం దౌర్భాగ్యం కాక మరోటి కాదు. జాతీయ



ప్రాజెక్టును నెత్తిన వేసుకుని లబ్ది పొందాలన్న చంద్రబాబు కారణంగానే ఆదిలోనే దీనికి అడ్డదారులు పడ్డాయి. మొత్తంగా విడివడ్డ ఎపికి రాజధాని రాలేదు. జీవనాడి అనుకున్న పోలవరం పూర్తి కాలేదు. పాలకుల తీరు కారణంగా ఈ రెండు ప్రాజెక్టులు పట్టాలకు ఎక్కలేదనడంలో సందేహం లేదు.

# చలికాలం ఆరోగ్య సమస్యలు

– కొత్త వేరియంట్ హెచ్చరికలపైనా భయాలు

–అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

హైదరాబాద్,డిసెంబర్22చలికాలంలో అనేక రకాల అనారోగ్య సమస్యలు వేధిస్తుం టాయి. సీజన్స్ మారినప్పుడు వ్యాధుల ప్రభావం మరింత పెరుగుతుం టాయి. చలికాలంలో చాలామంది ఎక్కువగా జలుబు సమస్యతో ఇబ్బంది పడుతుం టారు. ఎక్కువగా చల్లటి వాతావరణంలో ఉండడం వలన గొంతు సమస్యలు.. ముక్కు దిబ్బడ, జలుబు చేయడం వంటివి కలుగుతుం టాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా వ్యాప్తి అంటూ వార్తలు వస్తున్నాయి. మాస్కులు ధరించాలని, అప్రమత్తంగా ఉండాలి కేంద్రం హెచ్చరించింది, ఇక జలుబును తగ్గించు కునేం దుకు ప్రతిసారీ సప్లిమెంట్స్ కాకుండా.. ఇంట్లో ఉండే ఆహార పదార్థాలతోనూ ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. శీతాకాలంలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే.. అనారోగ్య సమస్యలు మాత్రమే కాకుండా.. జుట్టు, చర్మ, సమస్యలు తగ్గుతాయి. ఉసిరి, నెయ్యి,



బజ్రా, ఖర్జూరం, బాదం, ఆవాలు, పచ్చి కూరలు మొదలైనవాటి వలన ఈ సమస్య లను తగ్గించు కోవచ్చు. చలికాలంలో జలుబును తగ్గించి వెచ్చగా ఉంచే పదార్థాలు వాల్ నట్స్, బాదంపప్పు. వాల్ నట్స్ వేడిని కలిగిస్తాయి. దీంతో శరీరం వెచ్చగా ఉండడం మాత్రమే కాదు. నాడీ వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. పిల్లలకు వెచ్చిన బట్టలువేసినట్లుగానే వయసుపైబడ్డ వారు సైతం వెచ్చిన బట్టలు వేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

## నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం

గుంటూరు,డిసెంబర్22: మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులె త్తేసింది. మిర్చి రైతులు లబోదిబో మంటుం గా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాల యాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు,



పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది. కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళ్లు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం.

# బీజేపీకి కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కౌంటర్..

## మోదీని అడగండి..

బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బీజేపీపై వ్యంగ్యంగా విమర్శించారు. బీజేపీ చేసిన విమర్శలు గట్టి కౌంటర్ ఇచ్చారు సీఎం సిద్ధరామయ్య. సీఎం సిద్ధరాయ్య, మంత్రి బీఎజ్ జామీర్ అహ్మద్ ఖాన్? కరువు నిధులను ప్రకటించాలన ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కలిసి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసందే.అయితే సీఎం సిద్ధరామయ్య, మంత్రి జామీర్ అహ్మద్ విలసవంతమైన చార్టర్డ్ విమానం లో ఢిల్లీ వెళ్లడంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారు ప్రయాణించిన విమానానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారాయి.ఈ నేపథ్యంలో బీజేపీ నాయకుల విమర్శలకు సీఎం



సిద్ధరాయమ్య కౌంటర్ ఇచ్చారు. ఈ విషయంపై బెంగళూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. 'బీజేపీ వాళ్లు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందులో ప్రయాణం చేస్తున్నారో అడగాలి' అని అన్నారు




## ఒడుదొడుకుల మధ్య లాభాల్లో ముగిసిన మార్కెట్లు




దేశీయ స్టాక్‌మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడుదొడుకులతో కదలాడాయి. మార్కెట్ ముగిసే సమయానికి నిఫ్టీ 94 పాయింట్లు లాభపడి 21,349 వద్దకు చేరింది. సెన్సెక్స్ 241 పాయింట్లు పుంజుకుని 71,106 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, మారుతీ సుజుకి, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పేయింట్స్, టైటాన్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ కంపెనీ షేర్లు లాభాల్లో ట్రేడయ్యాయి. బ్యాంకులు మినహా, ఇతర రంగాల సూచీలు ఆటో, క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, ఆయిల్ %డ% గ్యాస్ 1 శాతం చొప్పున లాభపడగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెటల్, రియల్టీ 2 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1 శాతం చొప్పున పెరిగాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, బలహీనమైన యుఎస్ డాలర్‌తో భారత రూపాయి శుక్రవారం పెరిగింది.

# భారత్‌లో అడుగెట్టిన బెస్ట్ సీఎన్‌జీ కార్లు

### - గ్రాండ్ విటారా నుంచి ఆల్ట్రోజ్ వరకు..






దేశీయ విఫణిలో కేవలం పెట్రోల్, డీజిల్ కార్లకు మాత్రమే కాకుండా %జచీ+% కార్లకు కూడా డిమాండ్ రోజురోజుకి పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని వాహన తయారీ సంస్థలు కూడా తమ కార్లను %జచీ+% కార్లుగా రూపొందించి మార్కెట్లో విడుదల చేస్తున్నాయి.

ఈ కథనంలో 2023లో లాంచ్ అయిన బెస్ట్ సీఎన్‌జీ కార్లను గురించి తెలుసుకుందాం.

మారుతి గ్రాండ్ విటారా సీఎన్‌జీ%ఇండియన్ మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన మారుతి 'సుజుకి గ్రాండ్ వితారా'.. ఏప్రిల్ 2023న సీఎన్‌జీ కారుగా అడుగుపెట్టింది. 1.5 లీటర్ కె15సీ ఇంజిన్ కలిగిన ఈ కారు 26 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుంది. డిజైన్, ఫీచర్స్ పరంగా ఉత్తమంగా ఉన్న ఈ మోడల్ కేవలం సిటీ డ్రైవింగ్‌కు మాత్రమే కాకుండా హైవేలలో కూడా మంచి పనితీరుని అందిస్తుంది.

మారుతి బ్రెజ్జా సీఎన్‌జీ %దేశీయ విఫణిలో లాంచ్ అయిన మరో మారుతి %జచీ+% కారు బ్రెజ్జా. 2023 'మే'లో విడుదలైన ఈ కారు డిజైర్ సీఎన్‌జీ మాదిరిగానే 1.5 లీటర్ కె12సీ ఇంజిన్ కలిగి 20.15 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుంది. మంచి డిజైన్, ఆధునిక ఫీచర్స్ కలిగిన ఈ కారు సరసమైన ధర వద్ద లభిస్తున్న బెస్ట్ %జచీ+% కార్లలో ఒకటిగా ఉంది.

టాటా పంచ్ సీఎన్‌జీ %దేశీయ దిగ్గజం టాటా మోటార్స్ కంపెనీకి చెందిన 'పంచ్' మైక్రో %ూఖఎ% కూడా జూన్ 2023న %జచీ+% కారుగా లాంచ్ అయింది. సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్ కలిగిన ఈ కారు 73 పీఎస్ పవర్, 113 న్యూటన్ మీటర్ టార్క్ అందించే 1.2 లీటర్ 3 సిలినార్ ఇంజిన్ పొందుతుంది. ఇది 18.5 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుంది.

# సాదాసీదా క్యాబ్ డ్రైవరే కావొచ్చు

## ఓలా, ఉబెర్‌లకు గట్టిపోటీ ఇస్తున్నాడు!

ఓ సాదాసీదా క్యాబ్ డ్రైవర్ దేశీయ దిగ్గజ రైడ్ షేరింగ్ సంస్థలు ఓలా, ఉబెర్ గుత్తాదిపత్యానికి చెక్ పెడుతున్నాడు. చాపకింద నీరులా రైడ్ షేరింగ్ మార్కెట్‌ని శాసించే దిశగా వడిఒడిగా అడుగులు వేస్తున్నాడు.

ఇంతకీ ఆ క్యాబ్ డ్రైవర్ ఎవరు? ఓలా, ఉబెర్ మార్కెట్‌ను తనవైపుకి ఎలా తిప్పుకుంటున్నాడు?

చేతిలో వెహికల్ లేదు. అత్యవసరంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలి. ఆ సమయంలో మనం ఏం చేస్తాం. ఫోన్ తీసి వెంటే ఓలా, ఉబెర్‌తో పాటు ఇతర రైడ్ షేరింగ్ యాప్స్ ఓపెన్ చేసి అవసరానికి తగ్గట్లు బైక్, ఆటో, కారు ఇలా ఏదో ఒకటి బుక్ చేసుకుంటాం. సెకన్లు, నిమిషాల వ్యవధిలో సదరు క్యాబ్ డ్రైవర్ వచ్చి మనల్ని కోరుకున్న గమ్యానికి సురక్షితంగా వెళుతుంటారు. అలాంటి ఓ క్యాబ్ డ్రైవర్ సొంతంగా రైడ్ షేరింగ్ సంస్థను స్థాపించాడు. మార్కెట్‌లో కింగ్ మేకర్‌గా ఓలా, ఉబెర్‌లకు గట్టి పోటీ ఇస్తున్నాడు.

600 మందికి పైగా డ్రైవర్లతో

బెంగళూరు కేంద్రంగా ఒకప్పటి ఓలా, ఉబెర్‌లలో క్యాబ్ డ్రైవర్‌గా పని చేసిన లోకేష్ 'నానో ట్రావెల్స్' పేరుతో సొంతంగా స్టార్టప్‌ను ప్రారంభిచాడు. ఇప్పటికే ఆ సంస?థతో సుమారు 600పైగా డ్రైవర్లు భాగస్వామ్యమైనట్లు తెలుస్తోంది.

డ్రైవర్‌ని కాదు.. ఓ కంపెనీకి బాస్‌ని

ఈ తరుణంలో లోకేష్ నడుపుతున్న క్యాబ్‌ను బెంగళూరుకు చెందిన ఓ కస్టమర్ ప్రయాణించాడు. ప్రయాణించే సమయంలో కస్టమర్, నానో ట్రావెల్స్ ఓనర్ లోకేష్‌లు మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. అప్పుడే తాను క్యాబ్ డ్రైవర్‌ని కాదని, ఓలా,ఉబెర్‌ల తరహాలో నానో ట్రావెల్స్ పేరుతో ఓ స్టార్టప్‌ను ప్రారంభించినట్లు చెప్పాడు. అంతేకాదు నేటినుంచి యాపిల్ ఐఓఎస్ యూజర్లకు తమ సంస్థ యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, ఆ యాప్స్‌ను సొంతంగా డెవలప్ చేసింది తానేనని చెప్పడంతో ఆశ్చర్యపోవడం సదరు కష్టమర్ వంతైంది.

అవసరం అయితే ఫోన్ చేయండి

ఎయిర్‌పోర్ట్‌తో పాటు ఇతర అత్యవసర సమయాల్లో క్యాబ్ కావాల్సి ఉంటే ఫోన్ చేయమని కోరుతూ ఇరువురి ఒకరికొకరు ఇచ్చుపుచ్చుకున్నారు. లోకేష్ జరిపిన సంభాషణను కస్టమర్ ఎక్స్. కామ్‌లో ట్వీట్ చేయడం నెట్టింట్లో వైరల్‌గా మారింది.

డ్రైవర్ నుంచి ఆంత్రప్రెన్యూర్‌గా

ఆ ట్వీట్‌పై నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు. ఒక డ్రైవర్ నుంచి ఆంత్రప్రెన్యూర్‌గా ఎదుగుతున్నందుకు శుభాకాంక్షలు చెబుతుంటే రైడ్ షేరింగ్ మార్కెట్‌లో గట్టి పోటీ నెలకొంది. నిలబడడం కష్టమేనని అంటున్నారు.




## నోటిపూత,నోట్లో పుండ్లని ఇలా ఈజీగా తగ్గించుకోవచ్చు?

చాలా మందిని కూడా నోటి పూత నోటి పుండ్ల సమస్యలు చాలా ఇబ్బంది పెడుతూ ఉంటాయి.ఇక వీటి కారణంగా మనం సరిగ్గా ఆహారాన్ని కూడా తినలేము. ఈ నోటి పూత కారణంగా ఆహారం తినే సమయంలో విపరీతమైన నొప్పి కలుగుతుంది.
నోటిపూత ఉంటే అసలు కారం, మసాలా ఉండే పదార్థాలను తినలేము. కనీసం నీళ్లు కూడా విపరీతమైన ఇబ్బంది కలుగుతుంది. సాధారణంగా నోటిపూత దానంతట అదే తగ్గుతుంది. కొందరు ఆయింట్ మెంట్ లను వాడుతూ ఉంటారు. ఆయింట్ మెంట్ లతో పాటు కొన్ని రకాల చిట్కాలను వాడడం వల్ల నోటిపూత, నోటిలో పుండ్ల సమస్య నుండి చాలా త్వరగా ఉపశమనం కలుగుతుంది.
నోటిపూత తీవ్రతను తగ్గించే టిప్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.నోటిపూత, నోటిలో పుండ్లు, నోటి అల్సర్ వంటి సమస్యలతో బాధపడే వారు ఉప్పు, కారం, మసాలాలు తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. చప్పటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. అలాగే మింగడానికి వీలుగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. అదే విధంగా నీటిని ఎక్కువగా తాగాలి.బేకింగ్ సోడా కూడా మనకు ఎంతగానో సహాయపడుతుంది. బేకింగ్ సోడాలో నీటిని కలిపి పేస్ట్ లాగా చేసుకోవాలి. తరువాత ఈ పేస్ట్ ను నోట్లో అల్సర్లపై రాసి రెండు నిమిషాల పాటు అలాగే ఉంచాలి.తరువాత నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల నోటిపూత త్వరగా తగ్గుతుంది. అలాగే నోటి పుండ్లపై దూదితో లవంగం నూనెను రాయాలి. ఇలా రాయడం వల్ల నొప్పి తగ్గుతుంది. అలాగే ఆ భాగంలో ఉండే ఇన్ఫెక్షన్ కూడా తగ్గుతుంది.నోటిపూతతో బాధపడే వారు కొబ్బరి నూనెను వాడడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొబ్బరి నూనెలో యాంటీ మైక్రో బయాల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి పుండ్లను తగ్గించడంలో సహాయపడతాయి. నోటిపూతతో బాధపడే వారు కొబ్బరి నూనెను నేరుగా పుండ్లపై రాయవచ్చు లేదా కొబ్బరి నూనెను నోట్లో పోసుకుని ఆయిల్ పుల్లింగ్ చేయవచ్చు. ఎలా చేసిన కూడా మంచి ఫలితం ఉంటుంది.ఉప్పు నీటితో పుక్కిలించడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ ఉప్పు వేసి కలపాలి.

## శీతాకాలంలో అలాంటి సమస్యలు రాకూడదంటే..

### ఈ డ్రింక్ తాగాల్సిందే?



శీతాకాలం మొదలయ్యింది. చలి వణికిస్తోంది. దాంతో ప్రజలు ఇండ్లలో నుంచి రావాలి అని భయపడుతున్నారు. సూర్యోదయం అయిన తర్వాత బయటికి వస్తున్నారు. అయితే రోజు రోజుకి చలి తీవ్రత ఇంకా పెరుగుతూనే ఉంది.

అయితే ఈ కాలంలో చలి కారణంగా అనేక అనారోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. చలికాలంలో జలుబు, దగ్గుల, ఆస్తమా ఇలా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. దీంతో ఏ పనైనా చేయాలంటే అలసట, నీరసం వస్తాయి. జలుబు వచ్చిందంటే బాడీ అంత వీక్ అయిపోయి జ్వరం తగిలినట్టుగా ఉంటుంది.

దగ్గు జలుబు కారణంగా కొంతమందికి తల భారంగా కూడా అనిపిస్తూ ఉంటుంది. అయితే శీతాకాలంలో అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తాగాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇంతకీ ఆ డ్రింక్ ఏది? దానిని తాగడం వల్ల ఎటువంటి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

స్పైసీ మిల్క్ తయారు చేసుకోవడానికి ముందుగా మసాలాను రెడీ చేసుకోవాలి. దీని తయారు చేసుకోవడానికి మనకు ఐదు పదార్థాలు కావాలి. దీనికి 200మి.లీ నెయ్యి, 300 గ్రాముల పసుపు, 50 గ్రాముల సొంటి పొడి, 25 గ్రాములు నల్ల మిరియాల పొడి 15 గ్రాముల దాల్చిన చెక్క పొడిని తీసుకోవాలి.

ఈ డ్రింకును తయారు చేసుకోవడానికి ముందుగా స్టవ్ ఆన్ చేసి ఒక గిన్నె పెట్టుకొని అందులో నెయ్యి వేసి లో ఫ్లేమ్ లో వేడి చేయాలి. తర్వాత ఇందులో పసుపు వేసి మూడు నిమిషాలు కలుపుతూ ఉండాలి. ఆ తర్వాత మిగిలిన మసాలా పొడులు వేసుకోవాలి. తర్వాత పసుపు వాసన పోయేంతవరకు దాని రంగు మారేవరకు ఈ మిశ్రమాన్ని వేయించాలి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకొని ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. గాలి చొరబడని గాజు సీసాలో ఈ మిశ్రమాన్ని స్టోర్ చేసుకోవాలి. అయితే రాత్రి నిద్రపోయే ముందు ఒకటి స్పూన్ మిశ్రమాన్ని గోరువెచ్చని పాలలో వేసుకొని త్రాగాలి. ప్రతిరోజు ఈ పాలను తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ ఇమ్యూనిటీ బూస్టింగ్ డ్రింక్ ఒక నెల రోజుల పాటు తాగితే చలికాలంలో వచ్చే వ్యాధులను చెక్ పెట్టవచ్చు. ప్రతిరోజు ఈ స్పైసీ మిల్క్ తాగితే జలుబు, ఎలర్జీలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ నుంచి బయటపడవచ్చు. కాబట్టి చలికాలంలో వచ్చే సమస్యల నుంచి బయట పడాలంటే ఈ డ్రింక్ తాగాల్సిందే అంటున్నారు నిపుణులు.

## గర్వంగా ఉంది.. చాలా కష్టపడ్డాను!

### అతడొక అద్భుతం



దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 78 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో టీమిండియా సొంతం చేసుకుంది.

పార్ల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్ సంజూ శాంసన్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. బ్యాటింగ్‌కు కొంచెం కష్టంగా ఉన్న పిచ్‌పై సంజూ ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు.

ఈ మ్యాచ్‌లో 114 బంతులు ఎదుర్కొన్న శాంసన్ 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 108 పరుగులు చేశాడు. కాగా అంతర్జాతీయ క్రికెట్‌లో సంజూకు ఇదే తొలి సెంచరీ కావడం విశేషం. కీలక ఇన్నింగ్స్ ఆడిన సంజూకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ క్రమంలో పోస్ట్ మ్యాచ్ ప్రేజెంటేషన్‌లో శాంసన్ మాట్లాడుతూ.. "ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ సొంతం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది.
అదే విధంగా నా ప్రదర్శన పట్ల కూడా సంతృప్తిగా ఉన్నాను. గత కొంత కాలంగా నేను కష్టపడి పని చేస్తున్నాను. అందుకు తగ్గ ప్రతి ఫలం ఈరోజు దక్కింది. టీ20లతో పోలిస్తే వన్డే ఫార్మాట్‌లో పిచ్‌ను, బౌలర్ మైండ్‌సెట్‌ను అర్థం చేసుకోవడానికి మనకు కొంత సమయం ఉంటుంది.

# ధనుష్ కెప్టెన్ మిల్లర్ ఫస్ట్ లుక్ రిలీజ్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న మూవీ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న కెప్టెన్ మిల్లర్ నుంచి లాంఛ్ ఫస్ట్ సింగిల్ కిల్లర్ లో ధనుష్ కెప్టెన్ మిల్లర్‌గా ఎర్రటి స్కార్ఫ్ కట్టుకొనిచేతిలో తుపాకీతో అగ్రెసివ్ లుక్‌లో కనిపిస్తూ ఔరా అనిపిస్తున్నాడు. థియేటర్లలో ప్రభాస్ మేనియా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇక నెక్స్ట్ ఫీవర్ ధనుష్‌దేనంటూ నెట్టింట కెప్టెన్ మిల్లర్ హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. యాక్టింగ్ మాన్‌స్టర్ ధనుష్.. కెప్టెన్ మిల్లర్ ఆన్ ది వే అంటూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు నెటిజన్లు, మూవీ లవర్స్. ధనుష్ కామ్రేడ్ అవతార్‌లో కనిపిస్తూ.. సమరానికి అందరినీ మేల్కొలుపుతున్నట్టుగా ఉన్న కెప్టెన్ మిల్లర్ లుక్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్‌ఆర్‌ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో వస్తోన్న ఈ మూవీలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ (మరో కీ రోల్‌లో నటిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది. పొంగల్ కానుకగా జనవరి 2024లో రిలీజ్ కానుంది.



# బాహుబలి తరవాత మరో హిట్

సలార్ చిత్రంతో టాలీవుడ్ స్టార్ నటుడు ప్రభాస్ సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. 'బాహుబలి' ఫ్రాంఛైజీ తర్వాత ప్రభాస్ నుంచి ఆశించిన స్థాయిలో సినిమాలు రాలేదు. దీంతో చాలా కాలంగా ప్రభాస్ అభిమానులు హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన సలార్ చిత్రం సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. దీంతో డార్లింగ్ అభిమానుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. ఈ సినిమాను చూసేందుకు థియేటర్ల వద్దకు ఫ్యాన్స్ క్యూ కట్టారు. సినిమా థియేటర్స్ వద్ద టపాసులు పేల్చి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలు చోట్ల ప్రభాస్ భారీ కటౌట్స్ ఏర్పాటు చేసి పాలాభిషేకాలు చేసారు. డ్యాన్స్‌లు, డప్పు చప్పుళ్లతో హోరెత్తించారు. కొన్ని చోట్ల థియేటర్స్ ముందు ప్రభాస్ పోస్టర్లు పెట్టి కొబ్బరికాయలు కొట్టి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ హిట్టందించిన ప్రశాంత్ నీల్‌ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటించాడు.




# ప్రభాస్ మూవీ సలార్ విడుదల

## ప్రశంసలతో ముంచెత్తిన నెటిజన్లు

ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సలార్ చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. కేజీయఫ్ 2 లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన చిత్రం కావడంతో మొదటి నుంచే భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన రెండు ట్రైలర్‌లతో మరింత హైప్ క్రియేట్ చేశాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తెల్లవారుజామునే షోలు పడ్డాయి. సినిమా చూసిన అభిమానులు, ప్రేక్షకులు సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాహుబలి తర్వాత ప్రభాస్‌కు సరైన హిట్ పడలేదు. ఆయనతోపాటు ప్రేక్షకులు, అభిమానులు ఈ చిత్రం మీదే నమ్మకం పెట్టుకున్నారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ చిత్రం గురించి సోషల్ మీడియా వేదికగా చర్చించారు. సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్)లో సలార్ చిత్రానికి పాజిటివ్ టాక్ వినిపిస్తోంది. సినిమా బ్లాక్ బస్టర్ అని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ప్రభాస్ నటన అద్భుతమని, నట విశ్వరూపాన్ని చూపించాడని ట్వీట్స్ చేస్తున్నారు. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్‌న్ నటన కూడా అదిరిపోయిందని అంటున్నారు. ప్రశాంత్ టేకింగ్‌పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. ఫస్టాఫ్ సూపర్ అని, బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాకు ఎసెట్ అని పేర్కొన్నారు. బ్లాక్ బస్టర్‌తో ఈ ఏడాది ముగించారని కామెంట్ చేస్తున్నారు. కొందమంది వీక్షకులు యావరేజ్ సినిమా అని రాసుకొచ్చారు. సినిమా స్పెక్టాక్యూలర్ అని ఓ క్రిటిక్ రాసుకొచ్చారు. సెకెండాఫ్ ఎమోషన్, యాక్షన్ అదరిపోయిందని, ప్రభాస్ మాస్ మానియా చూపించారని అంటున్నారు.

# సలార్ బ్లాక్ బస్టర్..ప్రభాస్ అదుర్స్

## తొలిరోజే చూసి యంగ్‌హీరోల కామెంట్స్





సెలబ్రెటీలు కూడా సలార్ సినిమాను తొలిరోజే చూసి థ్రిల్ అవుతున్నారు. టాలీవుడ్ యంగ్ హీరోలు నిఖిల్, నవీన్ పోలిశెట్టి అయితే సినిమా చూసి రివ్యూలు కూడా పెట్టేశారు. ఇప్పుడే సలార్ సినిమా చూశా. మాన్‌స్టర్ బ్లాక్‌బస్టర్ అంతే.. ప్రభాస్ ఒక అద్భుతం. అతను స్క్రీన్‌పై ఉన్నంతసేపు గూస్‌బంప్స్ వచ్చేస్తాయంటూ నిఖిల్ సిద్దార్థ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా రివ్యూ ఇచ్చాడు. ఇంత అద్భుతమైన చిత్రాన్ని అందించినందుకు డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హోంబలే ఫిలింస్‌కు కంగ్రాట్స్ చెప్పారు. అలాగే బ్లాక్‌బస్టర్ సలార్ మూవీని తప్పక చూడాలని ఫ్యాన్స్‌కు సజెస్ట్ చేశాడు. ఇక యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి కూడా సలార్ చూసి తన అభిప్రాయాన్ని ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పంచుకున్నాడు. సలార్ సినిమా థియేటర్ల దగ్గర ఎంతో జోష్ నింపిందని తెలిపాడు. చాలా రోజుల నుంచి అందరూ ప్రభాస్ అన్నను ఇలా చూడాలనే వెయిట్ చేస్తున్నారని అన్నాడు. చెప్పాను కదా బాక్సాఫీస్ బద్దలయిపోద్ది అని అంటూనే.. ప్రభాస్‌కు, సలార్ టీమ్‌కు కంగ్రాట్స్ చెప్పాడు.

# జియోకు దక్కిన డంకీ ఓటిటి హక్కులు

షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'డంకీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతుంది. దీంతో ఈ సినిమాను చూసేందుకు ఆడియెన్స్ ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ సినిమాకు ఓటీటీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ దిగ్గజం జియో సినిమాస్ రూ.155 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసినట్లు సమాచారం.?

దీంతో రికార్డు ధరకు డంకీ ఓటీటీ రైట్స్ పోవడంతో షారుక్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. పంజాబ్‌లోని ఓ చిన్న గ్రామంలో నలుగురు స్నేహితులు ఇంగ్లండ్ వెళ్ళాలి అనుకుంటారు. అయితే వారు వెళ్లడానికి డబ్బు కానీ, వీసాలకి తగినంత చదువు కానీ ఉండదు.

ఈ క్రమంలోనే ఆ ఊరికి వచ్చిన హార్డీ సింగ్ (షారుక్ ఖాన్) వారి పరిస్థితిని అర్థం చేసుకుని ఇంగ్లండ్ తీసుకెళుతానని చెబుతాడు. దీనికోసం హార్డీ ప్రణాళికలు చేస్తాడు. అయితే ఈ ఐదుగురిలో ఒకరికి మాత్రమే వీసా వస్తుంది. మిగిలినవారికి దారులు మూసుకు పోతాయి. ఈ క్రమంలోనే వారు ఇంగ్లండ్ వెళ్లడానికి అక్రమ మార్గం ఎంచుకుంటారు. దొంగతనంగా డంకీ ట్రావెల్ ద్వారా లండన్?కు వెళ్లాలి అనుకుంటారు.




మరి వారి ప్రయత్నం ఎంతవరకు సక్సెస్ అయ్యింది? ఈ ప్రయాణంలో ఎదురైన ఇబ్బందులు ఏంటి? అసలు వాళ్ళు లండన్ కి ఎందుకు వెళ్ళాలి అనుకుంటున్నారు? అనేది అసలు కథ.